
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 21, ఆగష్టు 2024 16 పేజీలు



## పదిరోజుల్లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి



- 23,24 తేదీల్లో నూతన రెవెన్యూ ముసాయిదాపై జిల్లాలో వర్క్ షాప్‌లు
- ఎల్ఆర్ఎస్ పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్
- భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో...



# క్రమబద్ధీకరణకు కసరత్తు

వివరాలు 9లో..

- క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించనున్న అధికారులు
- ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్స్ సబ్మిషన్‌కు అవకాశం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ దశల్లో ఉన్న దరఖాస్తులు

### మూడు మాసాల్లో ప్రక్రియ పూర్తికి చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారానికి ప్రభుత్వము, అధికారులు కసరత్తు ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ప్రభుత్వము చర్యలు తీసు కుంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సి పాలిటీల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంతో ప్రభు త్వము ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి మూడు నెలల్లో క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసే దిశగా చర్యలు తీసు కుంటుంది. అనధికార లేఅవుట్లను క్రమబద్ధీ కరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభు త్వము ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రానున్న మూడు నెలల్లో ప్రక్రియను పూర్తి గావించనున్నట్లు అధికారులు అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నాలుగైదు సంవత్సరాలుగా దరఖాస్తు దారులు సమస్యల పరిష్కారానికి ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించేందుకు గత ప్రభుత్వము చర్యలు చేపట్టింది. 2020 ఆగస్టులో లేఅవుట్ క్రమబద్ధీకరణ స్కీం ప్రవే శపెట్టింది. ఈ స్కీం కింద అనధికార లేఔట్లను



16లో...

# రుద్రవెల్లి వద్ద పరవళ్లు తొక్కుతున్న మూసీ

- వంతెనపై నుంచి పొంగిపొర్లుతున్న మూసీ నీళ్ళు
- స్తంభించిన రాకపోకలు.. తీవ్ర అంతరాయం

**బీబీనగర్, ఆగష్టు 20 ప్రభాతవార్త**

హైద్రాబాద్ జంట నగరాలతో పాటు చుట్టు పక్కల కురిసిన వర్షాలతో మంగళవారం ఉదయం నుంచి మూఈస పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తుంది. మండలంలోని బీబీనగర్–భూదాన్‌పోచంపల్లి మండలాలను కలిపే రుద్రవెల్లి గ్రామ సమీపంలో గల కత్వ పై నుంచి మూసీ పరవళ్లు తొక్కుతూ ఉద్రుతంగా ప్రవహిస్నుది. దీంతో రెండు మండలాలకు వెళ్లే మార్గం గుండా రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంఘటన స్థలానికి రెవిన్యూ, పోలీసు సిబ్బంది చేరుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ మార్గం ఉండి ప్రయాణించే ప్రయాణికులను పెద్ద రావులపల్లి, మక్త అనంతాం గ్రామాల మీదుగా పంపించారు. హైద్రాబాద్ జంట నగరాల్లో వర్షం పడిన రపతి సారి ఇలాంటి



# ఈ చదువులు సాగేదెలా..?

- చింతపల్లి మండలం తక్కేళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల తతంగం
- పంతుళ్లు లేక పాఠాలు చెప్పక సర్కారు బళ్లు చావుదలకు వచ్చినయ్
- ఉన్న నలుగురిలో ఒకరు రిటైర్‌మెంట్ పేరుతో లాంగ్‌లీవ్
- ముగ్గురిలో ఒకరిని దత్తత తీసుకున్న కాంప్లెక్స్ హెడ్మాస్టర్
- మిగిలిన ఇద్దరు 7 తరగతులకు పాఠాలు చెప్పలేక అవస్థలు
- ఇట్లయితే మా పిల్లల చదువులు ఏం కావాలని ఆగ్రహించిన పేరెంట్స్
- పాఠశాల ముందు ఆందోళన చేపట్టి ధర్నా మా పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్

16లో...



# సాగర్ ఆయకట్టులో వరినాట్ల సందడి

వివరాలు 9లో..



- వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు
- అన్నదాతలకు కూలీల కొరత
- చివరి భూములకు అందని నీరు

**నేరేడుచర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో వరినాట్ల సందడి కొనసాగుతుంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌ల్లోకి సమృద్ధిగా నీరు రావడంతో ప్రభుత ్వం ఈనెల 2న ఎడమ కాలువకు సాగు నీరు విడుదల చేయగా ఈ నెల మొదటివారం చివరి రోజుల్లో పూర్తి స్థాయిలో మేజర్లకు నీరు విడుదలైంది. దీంతో రైతులు వరినారు మళ్లను పెంచడం నాటుకు అనుకూలంగా పొలాలను దున్నడం, నాటు పెట్టడం తదితర పనుల్లో నిమగ్నమయ్యారు. గత సంవత్సరం కృష్ణ పరివాహక ప్రాంతంలోవర్షాలు కురవక ప్రాజెక్ట్‌లు నిండక సాగునీరు విడుదల చేయలేదు. దీంతో ఈ సంవత్సరం కూడా ప్రాజెక్ట్‌లలోకి నీరు వస్తుందో రాదో అనే సందిగ్ధంలో రైతులు నారుమళ్ల పెంపకానికి విత్తనాలు చల్లలేదు. బోర్లు, బావులు, నీటి సదుపాయం ఉన్న కొంత మంది రైతులు

# విద్యార్థులకు వరం, జాతీయ ఉపకారం

చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:

చదువుకోవాలనే కోరిక ఉన్నా ఆర్థిక స్తోమత సరిగ్గా లేక ఎంతో మంది విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువు మధ్యలో మానేయకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తోంది. ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించేందుకు కేంద్రం ఉపకార వేతనాల రూపంలో అండగా ఉంటోంది. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పేరుతో పాఠశాల స్థాయిలోని మాధ్యమిక విద్యతోపాటు ఉన్నత చదువులు చదివే వరకు ఉపకార వేతనాలు అందిస్తోంది. వీటిని అందిపుచ్చుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగుతున్నారు. అవగాహన లేమి, ప్రచారలోపం, ఉపాధ్యాయులు నిరాసక్తతే దీనికి కారణం కావొచ్చని పలువురు చెబుతున్నారు. ఈ సారైనా పాఠశాల నిర్వాహకులు ఎక్కువ మందితో ఆన్‌లైన్ దరఖాస్తులు చేయించాలి. ఇందుకు సెప్టెంబర్ 11వరకు వెసులుబాటు ఉంది. నవంబర్ 24న జిల్లా కేంద్రంలో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఈ పరీక్షకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు, పరీక్ష విధానం, అర్హతలపై ప్రభాతవార్త కథనం.

చిట్యాల మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2375 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 7వ తరగతి ఉత్తీర్ణులై ప్రస్తుత ఏడాది 8వ తరగతి చదువుతున్న వారికి ఎన్ఎంఎంఎస్ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నారు. దీనికి మండలం నుంచి ఏటా కొంత మంది విద్యార్థులే హాజరవుతున్నారు. రాసిన కొద్దిమందిలోనే నేరడ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి, ద్వితీయ ర్యాంకులు సాధించారంటే వారి ప్రతిభను అర్థం చేసుకోవాలి. కానీ ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవడం లేదు. ప్రస్తుతం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మొత్తం 394 మంది ఉండగా ఇందులో 234 మంది బాలురు, 160 మంది బాలికలు ఉన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ విద్యార్థుల్లో చైతన్యం కలిగించాలి. ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలి. ఈ విషయంలోమండలంలో కొన్ని పాఠశాలలు మాత్రం ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్యపరిచి ప్రతి విద్యార్థితో దరఖాస్తు చేయించి, సరైన శిక్షణ ఇస్తే వారి ఉన్నత చదువులకు ఆలంబనగా నిల్చినవారవుతారు.

**ప్రతి ఏటా రూ. 12వేలు.....**

8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయస్థాయిలో ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించి ఎంపికైన విద్యార్థులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ పూర్తయ్యే వరకు ప్రతినెలకు రూ. వెయ్యి చొప్పున ఏడాదికి రూ. 12వేలు ఉపకారవేతనాన్ని అంది స్తారు. నాలుగేళ్లలో విద్యార్థి ఉపకార వేతనం రూ. 48వేలు అందు కుంటారు. ఎంపికైన విద్యా ర్థులకు జాతీయ బ్యాంకులోని వారి ఖాతాల్లో ఏటా ఉపకార వేతనం జమ అవుతుంది. దీంతో నాలుగేళ్లపాటు ఉపకారం అందుకుంటూ పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంది.

**రాత పరీక్ష ఎలా ఉంటుందంటే.....**

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 3 గంటల పాటు రెండు ప్రశ్నపత్రాల ద్వారా పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఒక్కో విభాగంలో 90 మార్కులు చొప్పున రెండు విభాగాలలో మొత్తం 180 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు కేటాయిస్తారు. నెగిటివ్ మార్కులు ఉండవు.

**మెంటల్ ఎబిలిటి టెస్ట్ ( మ్యాట్)**

మొదటి విభాగంలో 90 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు 90 మార్కులు ఉంటాయి. ఇందులో రీజనింగ్ ఎబిలిటీస్, సంఖ్యాశాస్త్రం, పదాల బిన్న పరీక్ష, సెంబరన అనాలజీ, ఆల్ఫాబెట్ అనాలజీ, కోడింగ్ డీకోడింగ్, వెన్ చిత్రాలు, మిర్రర్ ఇమేజ్, వాటర్ ఇమేజ్, తదితర అంశాలలో ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ఏటా సామర్థ్య పరీక్షలో రెండు కొత్త అంశాలపైప్రశ్నలు ఉంటాయి. వీటిని విద్యార్థులు బాగా సాధన చేయాలి. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు స్కోర్ చేసుకునే అవకాశం ఇందులో ఉంటుంది. విద్యార్థులు చురుకుగా, సృజనాత్మకంగా ఆలోచిస్తే అది సాధ్యమవుతుంది.

**స్కాలర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (శాట్)**

రెండో విభాగంలో 7వ తరగతి సిలబస్, 8వ తరగతి సగం సిలబస్ పై ప్రశ్నలు అడుగుతారు. మొత్తం 90 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు 90 మార్కులు ఉంటాయి. ఇందులో గణితం 20 మార్కులు, భౌతిక రసాయన, జీవ శాస్త్రం కలిపి 30 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 35 మార్కులు ఇస్తారు. పరీక్ష ఇంగ్లీష్, తెలుగుభాషల్లో బహుళైచిక (మల్టిపుల్ చాయిస్) రూపంలో ఉంటాయి.

**అర్హులు వీరే.....**

- ప్రభుత్వ,స్థానిక సంస్థలు, ఎయిడెడ్ పాఠశాలలతోపాటు వసతి సదుపాయం లేకుండా ఆదర్శ పాఠశాలల్లో ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు.

- 7వ తరగతి ఫలితాలలో ఓసి, బిసిలు 55శాతం, ఎస్సీ, ఎస్టీలు 50శాతం మార్కులు లేదా దానికి సమానమైన గ్రేడ్ పొందితే చాలు.

**తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 3.50లక్షల లోపు ఉండాలి.**

**దరఖాస్తు విధానం.....**

ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. రాష్ట్రప్రభుత్వ సెంకడరీ ఎడ్యుకేషన్ బోర్డు వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఫోటోలతో దరఖాస్తులను ఆయా స్కూళ్ళు సమర్పించాలి. అనంతరం ఆ దరఖాస్తుల ప్రింటవుట్లను, ధ్రువీకరణ పత్రాలను డీఈవోలకు పంపాలి. ప్రతి విద్యార్థికి పరీక్ష ఫీజు రూ.100 (ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు రూ. 50) ఎస్‌బిఐ చలానా రూపంలో జతచేయాలి.

**ముఖ్యమైన తేదీలు.....**

- సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసేందుకు చివరి తేది 11.09.2024

- దరఖాస్తు ఫారాలు, ధ్రువపత్రాలను డీఈఓ కార్యాలయంలో అందజేసేందుకు చివరి తేది 13.09.2024

**ఉన్నత చదువులకు అండగా ఎన్ఎంఎంఎస్**

**- పానుగోతు సైదానాయక్,ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి,చిట్యాల**



పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యా ర్థులకు జాతీయ ఉపకారంతో ప్రయో జనం కలుగుతుంది. విద్యా ర్థులు ప్రణాళికబద్ధంగా చదివితే అర్హత సాధించవచ్చు. దీంతో ఉన్నత చదువులకు అవకాశం ఉంటుంది. గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రంలో వివిధ అంశాలపై అవ గాహన పెంచుకోవాలి. మానసిక సామర్థ్యానికి సంబంధించిన అంశాలను ప్రతిరోజు సాధన చేయాలి. గతంలోని పరీక్ష పేపర్లలో వచ్చిన ప్రశ్నలకు అనుగుణంగా సాధన చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ పరీక్ష వల్ల భవిష్యత్తులో రాసే పదవ తరగతిలో 10జిపిఏ సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుంది.

## ట్రామా కేర్ సెంటర్‌కు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

కట్టంగూర్, ఆగస్టు 20,ప్రభాతవార్త





హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కట్టంగూర్ మండలంలోని పామన్‌గుండ్ల శివారులో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కట్టంగూర్ మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్‌ను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం ఆయన నల్లగొండ జిల్లాలోని కట్టంగూర్ మండలంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గల సరిహద్దులో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. మూడు రోజుల్లో గుర్తించిన ప్రభుత్వ స్థలం,ఖాళీ స్థలాన్ని స్పష్టంగా విభజించి హద్దులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.అంతేకాకుండా గుర్తించిన స్థలంలో చెట్లను తొలగించాలని, చెత్తచెదారాన్ని తీసివేసి చదును చేయించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జయసుధతో గ్రామంలో ఫీవర్ సర్వే వివరాలను, శానిటేషన్, ఎల్ఆర్ఎస్ ప్రక్రియలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట పలువురు జిల్లా, మండల అధికారులు ఉన్నారు.

## పదిరోజుల్లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి




ప్రభాతవార్త,సూర్యాపేట:

రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులలైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, నూతన రెవెన్యూ చట్టం – 2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, జిల్లా కలెక్టర్లతో మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకురాబోతున్న నూతన రెవెన్యూ చట్టం 2024పై ప్రజల నుంచి విస్తృత స్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలని, ఇందులో భాగంగా ఈనెల 23, 24 తేదీల్లో ఆయా జిల్లాల్లో స్థానిక పరిస్థితులను బట్టి నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై వివిధ రంగాల మేధావులతో వర్క్ షాప్ నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ధరణి సమస్యపై గత ప్రభుత్వంఒల వచ్చిన దరఖాస్తులతోపాటు ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన దరఖాస్తులను వచ్చే పదిరోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. తిరస్కరించిన దరఖాస్తులకు సరైన కారణాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, ఇరిగేషన్ ఈఈ సత్య నారాయణ, సిపిఓ కిషన్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, పిఆర్ఈఈ మాధవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ధరల పట్టికను రెండుభాషల్లో ప్రదర్శించాలి

### -సాధారణ ప్రసవాలు జరిగేలా డాక్టర్లు కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త,సూర్యాపేట:

ప్రతి హాస్పిటల్ వారం రోజుల్లో హాస్పిటల్ కన్సల్టేషన్ ఫీజు వివరాలు, టెస్ట్ ప్రకారం చారిగు రేట్ వివరాలు, సిబ్బంది వివరాలతో కూడిన బోర్డులను హాస్పటల్ ముందు బాగాంలో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్ యజమానులు, డాక్టర్లతో కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బోర్డులను తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ప్రవేశంలోనే ప్రదర్శించాలని హాస్పిటల్ యజమానులకు, డాక్టర్లకు సూచించారు. గైనకాలజిస్టులు తమదగ్గరికి వచ్చే గర్భావతులకు జెనిటిక్స్ సమస్యలు, పోషకాలుతో కూడిన ఆహారంపై పలు సూచనలు ఇవ్వాలని, తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కన్నా ప్రైవేట్ హాస్పిటల్స్‌లో సిజేరియన్లు ద్వారా ప్రసవాలు అయ్యే విధంగా ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. హాస్పిటల్ వారు 3 సంవత్సరాల వరకు మెడికల్ రికార్డ్స్ భద్ర పరచాలని కలెక్టర్ సూచించారు. సేవాభావ దృక్పదంతో వైద్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ కోటాచలం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్, డిసిహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# చౌటుప్పల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

*చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త*




చౌటుప్పల్‌లోని ప్రశాంతి నర్సింగ్ హోంలో ఓ మహిళ కడుపులో నుంచి 4 కిలోల కనితిని బటికి తీసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ప్రశాంతి నర్సింగ్ హోంకు జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన పగడాల లక్ష్మమ్మ (69) గత రెండు నెలలుగా కడుపునొప్పితో బాదపడుతుంది. ఈ నెల 17న ఆస్పత్రికి వచ్చిన లక్ష్మమ్మకు పూర్తిగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం డా॥కె.రాజగోపాల్ ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న 4 కిలోల గడ్డను బయటికి తీశారు. ఆపరేషన్ విజయవతం కావడం పట్ల డా॥రాజగోపాల్, వైద్యులను అభినందించారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



భారత మాజీ ప్రధాని స ్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం రాజీవ్ స్మారక భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి.ఖయ్యూం, నల్ల నర్సింహా, బోయ రామచంద్రం, సుర్వి నర్సింహాగౌడ , ఎండి.రఫీ, బొడిగె బాలక్రిష్ణ, లింగస్వామి, ఏసు, గోపాల్, సాతిరి రమేష్, బుచ్చిరాములు తదితరులున్నారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన దూదిమెట్ల బాలరాజు

*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మంగళవారం నూతన వధూ వరులను ఆశీర్వదించారు. కొండమడుగు గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షులు మిర్యాల మైసయ్య కుమారుడి వివాహం అనంతరం వారి స్వగృహానికి విచ్చేసి నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, భువనగిరి మాజీ మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, కడెం సాయిలు, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, కడెం పాండురంగం, గాండ్ల రవి, కుతాడి యాదగిరి, కడెం పాలకుమార్, ఎండి.మున్నా, కడెం శ్రీకాంత్, మోటె మహేష్, కురుమిళ్ల భానుచందర్, గంజి శివకుమార్, పచ్చిమట్ల వంశీగౌడ్, గంజి రాము, జూకంటి రాజేష్, బర్మా ప్రవీణ్ తదితరులున్నారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

*నేరేడుచర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామంలో జరిగిన ఘర్షణలో మహ మ్మద్ షేక్ జానీ (47) చికిత్స పొందుతూ మృతి చెందగా నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన మహ మ్మద్ షేక్ మీరా,మహ్మద్ షేక్‌జాన్, మహ మ్మద్ షేక్ ఆశాబి ముగ్గురు కలిసి పాత కక్షలు, కుటుంబ తగాదాలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 15వ తేది సాయంత్రం కర్రలు, ఇనుపరాడ్‌తో మహ మ్మద్ షేక్ జానీపై దాడి చేశారు. అనంతరం జానీ భార్య సన్నీబి గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించింది. రాత్రి ఇంటి వద్దనే ఉన్న జాని ఈనెల 16వ తేదీన సూర్యాపేటలోని శ్రీరామ్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయించింది. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో ఈనెల 17న హైద్రాబాద్ బిఎన్.రెడ్డి నగర్‌లోని వెల్‌నెస్ ఆస్పత్రికి మెరుగైన చికిత ్స కోసం తీసుకు వెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడి ఆస్పత్రి వైద్యులు సమాచారం ఇవ్వడంతో భార్య ఆశాబి ఈనెల 18న ఉదయం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. 18న సాయంత్రం జానీ మృతి చెందాడు. భార్య ఆశాబి ఫిర్యాదు మేరకు హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో పోస్టమార్టం అనంతరం కేసు నమోదు చేసుకొని హుజూర్‌నగర్ సిఐ ఆద్వర్యంలో విచారణ జరిపినట్లు తెలిపారు.నిందితులను మంగళవారం పట్టుకొని సాయంత్రం కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

*చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర ్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలన్నారు. రుణమాఫీ కోసం రైతులు కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రభుత్వం తక్షణం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, బండారు నర్సింహా, చీరిక అలివేలు, గంగదేవి సైదులు, ఎండి.పాషా, జక్కిడి రాంరెడ్డి, జక్కిడి గోపాల్‌రెడ్డి, మునగాల మాసిరెడ్డి, లక్ష్మయ్య, పెంటారెడ్డి, నర్సింహా తదితరులున్నారు.

## రాజీవ్ జయంతి వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

బీబీనగదర్ మండలం కొండమడుగు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల రామాంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార ్యక్రమంలో మాజీ సర్పంచు సుర్వి వేణుగౌడ్, మాజీ ఉప సర్పంచు రంగా కృష్ణవేణి, గోపాల్‌గౌడ్, మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలుగౌడ్, మాజీ వార్డు సభ్యులు బండమీది జ్యోతి శ్రీరామ్‌గౌడ్, పెంటబోయిన రాము, అరిగె పోశయ్య, మల్గారం పాండు, పళ్ల మల్లారెడ్డి, బాషబోయిన బాలరాజు, చిన్నగట్ల యాదగిరి, ఎండి.అబ్బు, ఎరుపుల ప్రేమ్‌రాజ్, తోట మహేష్, వాకిటి నిఖిల్‌రెడ్డి, గుండ్ల కరుణాకర్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని వ్యక్తి మృతి

**కేతేపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మండలపురం గ్రామానికి సంబంధించిన తీగల దిలీప్, తండ్రి సైదులు, వయస్సు 22 సంవత్సరాలు అను వ్యక్తి భారత్ పెట్రోల్ బంకు దగ్గర రోడ్డు దాటుతుండగా హైదరా బాద్ నుంచి విజయవాడ వెళ్ళు మహీంద్రా కారు అతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి దిలీప్‌ను ఢీకొనగా మృతుడు దిలీప్ తీవ్ర గాయాలవగా అంబులెన్స్ ద్వారా నకిరేకల్ ఏరియా హాస్పిటల్ వద్దకు తీసుకువెళ్ళసరికి అప్పటికే అతను మృతి చెందాడని వైద్యులు తెలిపినారు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడమైనదని ఎస్ఐ శివతేజ తెలిపారు.



## గుండెపోటుతో యువకుడు మృతి

*చండూరు రూరల్,20ఆగష్టు,ప్రభాతవార్త:*



గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని ఇడికుడ గ్రామంలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఇరిగి కృష్ణ(34) మర్రిగూడ మండలంలోని భీమనపల్లి గ్రామానికి శుభకార్యం నిమిత్తం వెళ్లాడు.మంగళవారం ఉదయం కడుపులో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపాడు.సుమారు 12గంటల సమయంలో నొప్పి తీవ్రమవడంతో చండూరులోని ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు వారు తెలిపారు మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.యువకుని మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడెం గ్రామానికి చెందిన సాయికిరణ్(19) మోటార్ సైకిల్ ఢీకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని తండ్రి ధరావత్ ప్రభాకర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడు మోటార్ సైకిల్‌పై బీబీనగర్‌కు వచ్చి వెల్తుండగా, మార్గమధ్యలో భారత్ గ్యాస్ ఆఫీస్ దాటిన తర్వాత ఎదురుగా వచ్చిన పల్సర్ మోటార్ సైకిల్ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయికిరణ్ తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యుత్‌ఘాతంతో గేదె మృతి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త*



విద్యుత్‌ఘాతంతో పాడి గేదే మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని యడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది.బాధిత పాడి రైతు బక్కతట్ల శశిరేఖ తెలిపిన వివరాల ప్రకారం తనకు చెందిన రూ.1,00,000/- విలువ గల ఐదు సంవత్సరాల నిండు చూడుతో ఉన్న గేదె మేతకు వచ్చి విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయిందని వాపోయారు.అధికారులు, ప్రభుత్వం తనకు జరిగిన నష్టానికి ఏదైనా పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## కోతుల దాడిలో ఉపాధ్యాయురాలికి గాయాలు

*బచ్చన్నపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :*

మండలంలోని బండనాగారం యుపీఎస్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సుజాత పాఠశాలలోని ఆవరణలో ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు వచ్చి దాడిచేయడంతో ఉపాధ్యాయురాలు సుజాత కిందపడడంతో చేయి విరిగి గాయాలపాలైంది. దీంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు ఆస్పత్రికి తరలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సిద్దయ్య మాట్లాడుతూ స్కూల్ ఆవరణలో కోతుల బెడద ఎక్కువైందని, విద్యార్థులకు, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని తెలిపారు. స్కూలు ఆవరణలో కూడా చెట్లు విపరీతగా పెరగడంకూడా ఒక కారణం అన్నారు.

# సీపీయం పార్టీ కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగశీలి అనసూర్యమ్మ

**మునగాల, ప్రభాతవార్త :**

నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బతికి సీపీయం పార్టీ నిర్మాణం కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగశీలి కామ్రేడ్ ముదిరెడ్డి అనసూయమ్మ అని సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవరం అనారోగ్యంతో అనసూర్యమ్మ మృతి చెందడంతో మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో వారి భౌతికకాయంపై పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. మునగాల పరిగణలో కమ్యూనిస్టు పార్టీకు కంచుకోటగా ఉన్న నరసింహులగూడెం గ్రామంలో సీపీయం పార్టీ నిర్మాణం కోసం బలైన మొక్కవోని ధైర్యంతో పార్టీ శ్రేణులకు అండగా ఉండి కుటుంబాన్ని కాపాడడంలో అనసూర్యమ్మ కీలకపాత్ర పోషించారని అన్నారు. ఆమె ధైర్య సాహసాలు ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. సీపీయం పార్టీకు అనసూర్యమ్మ మృతి తీరని లోటన్నారు. ఆమె ఆశయ సాధన కోసం పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. అంత్యక్రియల్లో సీపీయం నల్గొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీయం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మాదివెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి, సీపీయం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మిట్టగడుపుల ముత్యాలు, పల్లె వెంకట్‌రెడ్డి, చిన్నపండి నరసయ్య, వీరబోయిన రవి, సీపీయం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు



పుచ్చకాయల నర్సిరెడ్డి, సీపీయం పార్టీ కార్యదర్శి చందా చంద్రయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, సీపీయం హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోషణపోయిన హుస్సేన్, జిల్లా నాయకులు శీలం శ్రీను, సీపీయం పార్టీ నాయకులు షేక్ సైదా, వీరబోయి వెంకన్న, పిచ్చయ్య, గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, సీపీయం శాఖ కార్యదర్శి మారం వెంకటరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, నాయకులు సోమపంగు గురవయ్య, శరబంధ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యురాలిపై అత్యాచారాన్ని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**కోదాడ, ప్రభాతవార్త :**

కోల్‌కత్తాలో వైద్యురాలు మేమితపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ మంగళవారం మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో స్థానిక రామాలయం నుంచి బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వరకు పట్టణ మహిళలు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె సులోచన మాట్లాడుతూ .. వైద్యులు, దేవుళ్ళతో సమానమని వైద్యో నారాయణ హరి అన్న పదాన్ని మరిచి ఒక వైద్యురాలిపై సభ్యసమాజం తలదించుకునేలా దాడి చేసి అత్యాచారం చేయడం విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మమతా బెనర్జీ ఒక మహిళ అయ్యి ఉండి ఒక మహిళా డాక్టర్‌ను చంపిన హంతకులకు మద్దతుగా నిలవడం శోచనీయమని అన్నారు. ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి వారం రోజులు అయినా ఇప్పటి వరకు దోషులను గుర్తించి అరెస్టు చేయడం గాని, శిక్షించడం గాని జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మానవ మృగాలను నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు జరగడం వలన భవిష్యత్తులో డాక్టర్ చదవడానికి మహిళలు ఎవ్వరూ ముందుకు రారని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవ్వకుండా కేంద్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు ఏర్పరచి దోషులను ఉరి తీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత, మాజీ కౌన్సిలర్ పాలూరి ఈశ్వరి, రామ్‌శెట్టి కృష్ణవేణి, మాతంగి శైలజ, ఎం.దేవి, గురులక్ష్మి, ప్రమీల, లక్ష్మి, శెట్టి శిరీష, రామ్‌శెట్టి ప్రమీల, కోట గురులక్ష్మి, సుంకర సూర్యకళ, ఖాజాబీ, కళావతి, సంధ్య, అన్నపూర్ణ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సాగుభూమి సమస్యపై తహసిల్దార్‌కు వినతి

**మునగాల, ప్రభాతవార్త :**

దళితులు సాగు చేసుకుంటున్నవంటి భూమిపై పెత్తందారులు ఆగడాలు సాగిస్తూ అధికార పార్టీ నాయకుల వత్తాసుతో దళితులపైనే కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గణపవరం గ్రామ దళితుల భూమి సాగు సమస్యపై స్థానిక తహసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... మండల పరిధిలోని గణపవరం గ్రామంలో సర్వే నెంబర్ 28లో చెరువు శంకం కింద ఉన్న భూమిలో ఆ గ్రామానికి చెందిన సెంటు భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలైన సురేపల్లి గోపిర, సూరేపల్లి రమేష్, సూరేపల్లి శ్రీను, సూరేపల్లి నాగార్జున కుటుంబాలకు చెందిన వారు తన తాతలు, తండ్రుల నుంచి తమకు తిండి గింజల కోసం, కుటుంబ పోషణ కోసం వ్యవసాయం సేద్యం చేసుకునేవారని, అలాంటి భమ్రిపై ఆధారపడి పండిన పంటలో కాలం వెళ్ళదీస్తున్న దళిత కుటుంబాలపై కక్ష్యగట్టి గ్రామానికి చెందిన గోపిరెడ్డి



నాగిరెడ్డి అధికార నాయకుల అండతో దళితులపైన దౌర్జన్యానికి దిగుతూ ఆ భూమిని ఆక్రమించుకుని మట్టిని పోసి చదును చేస్తూ తన పక్కనే ఉన్నపొలానికి కలుపుకుని సేద్యానికి దిగడం, దీనికి కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు వత్తాఉ పలకడం ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇట్టి భూమి విషయంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత భూ భాధతులు సూరేపల్లి శ్రీను, మాతంగి భిక్షం, బచ్చలకూరి వెంకటేష్, బట్టల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు

**నడిగూడెం,ఆగష్టు20, ప్రభాతవార్త :** రైతు రుణమాఫీ 2024కు సంబంధించి మూడు విడతల్లో రైతులకు చెందిన రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ అయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సాంకేతిక కారణాలు, బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేని కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నెంబర్‌లలో తప్పులు ఉన్నవి, పాస్ బుక్ నెంబర్‌లు లేనివి, బ్యాంకు ఖాతాలో ఉన్న పేర్లతో ఆధార్‌లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు కారణాలతో కొందరు రైతులకు చెందిన రుణం ఖాతాలో జమ కాలేదని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించేందుకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్‌లు నేటి నుంచి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల విజ్ఞప్తులు ఫిర్యాదులను తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. రూ.2లక్షల పైబడి రుణం కలిగిన రైతులకు రూ.2లక్షలు పోగా మిగతా రుణం తిరిగి చెల్లించేందుకు రైతులు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం నుంచి రెండు, మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో ఆదేశాలు వెలుబడతాయని అన్నారు. రుణమాఫీకి సంబంధించి విజ్ఞప్తులు, సమస్యలు, సందేహాలు ఉంటే ఆయా క్లష్టర్‌లలో, రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అన్నారు. గడువు లోపు రుణం పొందిన రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని మండల వ్యవసాయాధికారి దేవప్రసాద్ తెలిపారు. జీవో నెంబర్ 567 ప్రకారం రైతులకు రుణమాఫీ అందుతుందని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆయా క్లష్టర్‌లలోని రైతు వేదికల్లో ప్రత్యేక విజ్ఞప్తుల విభాగానికి సందర్శించి ఫిర్యాదులను అందజేయాలని కోరారు.

కోదాడ



వార్త

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

**నడిగూడెం,ఆగష్టు20, ప్రభాతవార్త :**



మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని మాట్లాడుతూ ... సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకు వచ్చారని అన్నారు. ఆయన సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఓటు హక్కు వయస్సు 18 యేండ్లకు తగ్గించి యువతకు ఓటు హక్కును కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగా రెడ్డి, నీలిమ, గాంధీ, సంధ్య, వెంకట్‌రెడ్డి, రవి, సత్తార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు పెంచాలి

**నడిగూడెం,ఆగష్టు20, ప్రభాతవార్త :**

కార్మికుల వేతనాలను పెంచకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడు మాసాలు గడుస్తున్నా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలను సవరించకుండా పాత వేతనాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్‌డీఏ ప్రభుత్వం రద్దు చేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా చేసిందని అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లిస్తున్నా రూ.3వేల వేతనాన్ని రూ.10వేలకు పెంచాలని కోరారు. రెండవ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్‌లు, శ్రమదోపిడికి గురవుతున్నందున సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు.

# సాంకేతికతకు అర్జునుడు రాజీవ్‌గాంధీ

**కోదాడ, ప్రభాతవార్త :**



భారతదేశంలో సాంకేతిక విజ్ఞానానికి ఆధ్యుడు రాజీవ్‌గాందీ అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్‌లు అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాందీ జయంతిని పురస్కరించుకుని స్థానిక రంగా థియేటర్‌చౌరస్తాలో రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి రాజీవ్‌గాంధీ అన్నారు. నేటి యువత రాజీవ్‌గాందీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో జీవిత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యెర్నేని వెంకటరత్నం, బాబు, పెండెం వెంకటేశ్వర్లు, మల్లెల బ్రహ్మయ్య, గుడు గుంట్లా సాయి పంది తిరుపయ్య,పలువురుకౌన్సిలర్‌లు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# విద్యాభివృద్ధిలో "ఉత్తమ" కృషి






- హుజూర్‌నగర్‌కు ప్రభుత్వ ఐటిఐ కళాశాల మంజూరు
- ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెరొక రూ.కోటి మంజూరు
- ఉత్తమ్ అభివృద్ధికి జేజేలు పలుకుతున్న మేధావులు, విద్యార్థులు

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 20 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంగా విద్యాభివృద్ధి కోసం పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్త_మ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషికి ప్రజ లు, విద్యార్థులు, మేధావులు బ్రహ్మరథం పడుతున్నారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత ్వం అధికారంలోకి రాగానే అభివృద్ధే ధ్యేయంగా నియోజవర్గంలో ఎన్నో కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం, ఎన్ఎస్పీ కాలువల ఆధునీకీకరణ, లిఫ్ట్ ఇరిగేషన్‌ల మంజూరుతోపాటు ఇందిరమ్మ మోడల్ సింగిల్ బెడ్ రూం గృహాల ఆధునీకరణల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఈ ప్రాంత విద్యార్థుల కోసం నియోజకవర్గంలో ఉన ్న సిమెంట్ ఫ్యాక్టరీలు, రైస్ మిల్లులు, ఇతర పరి శ్రమలలో విద్యా, ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా నూతనంగా పట్టణ పరిధిలోని ఫణిగిరిగట్టు వద్ద ఐటిఐ కళాశాల మంజూరు చేయడం, కళాశాల నిర్మాణ ంలో భాగంగా రూ.6.05 కోట్లతో సాంకేతిక విద్యలో వచ్చిన నూతన టెక్నాలజీ ఆధారంగా వృత్తి శిక్షణ కోర్సు లు నేర్చుకునేందుకు అవసరమైన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ షెడ్ల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఐటిఐ కళాశాల భవన నిర్మాణం కోసం మరో రూ.20 కోట్లు మంజూరు చేయించేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత ్వ జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణం, ఇతర అభివృద్ధి సౌకర్యాల కోసం రూ.1 కోటి మంజూరు చేయడంతో పాటు పట్టణంలోఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం మరో రూ. కోటి కేటాయిం చి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఇంటర్, డిగ్రీ, సాంకేతిక విద్యను నేర్చుకునేందుకు కోట్ల రూపాయల మంజూరు తో ప్రత్యేకంగా కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్ నిజంగా ఉత్తముడేనని ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, మేధావులు




పేర్కొంటునా ్నరు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో రెండు డిగ్రీ కళాశాలలుండగా కోదాడలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలగా 1968లో స్థాపించబడి అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా గుర్తింపు పొందిన తర్వాత తిరిగి ఉమ్మడి రా ష్ట్రంలో నాడు మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల మంజూరుతో హుజూర్‌నగర్‌కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూ రు చేసి రూ.5 కోట్లతో 2012-13 సంవత్స రాల్లో కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయబడి 2013లో కళాశాల ప్రారంభమై ప్రస్తుతం నడుస్తుండగా తిరిగి మరో సారి ఉత్తముడు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మ ంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తన హయాంలో మంజూరైన మాస పుత్రిక అయిన డిగ్రీ కళాశాల అభివృద్ధికి తిరిగి రూ.కోటి మంజూరు చేసి అభివృద్ధి చేయడాన్ని ఈ ప్రాంత ప్రజలు ఆయన విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గొప్పగా చెప్పుకుంటు అభినందనలు తెలుపుతున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో భారీ వర్షాలు, ధరణి, నూతన రెవెన్యూ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని అందువల్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండడంతో పాటు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ముఖ్యంగా ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకరావాలని ఆయన ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకోని పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం లేదా నడిపించడం చేయాలని అన్నారు. ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులతో తీసుకరానున్న కొత్త రెవెన్యూ చట్టంపై ఈ నెల 23, 24 తేదీలలో జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి వేధావులు, సీనియర్ సిటిజన్ల అభిప్రాయాలను తీసుకోని రాష్ట్రస్థాయికి పంపించాలని ఆయన కోరారు. ధరణి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లు పెండింగ్‌లో ఉన్న అన్ని ధరణి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతం చేయాలని గతంలో ఏవైనా డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయనట్లయితే ఇప్పుడు అప్‌లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున అలాంటి వాటిని గుర్తించి అప్‌లోడ్ చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి




మాట్లాడుతూ రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా సాగునీటి ట్యాంకులు, చెరువులు కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని వాగులు, వంకలు, కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అవసరమైతే ట్రాఫిక్‌ను మళ్లించాలని తెలిపారు. ఈ నెల 25 వరకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసిందని అన్నారు. పరిస్థితులను బట్టి ఆయా జిల్లాలలో పాఠశాలల మూసి వేయడం లేదా నడిపించడం చేయాలని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు రానున్న కొత్త రెవెన్యూ చట్టంపై ఈ నెల 23, 24 తేదిలలో వర్క్ షాప్‌లు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు అన్నింటిని ఒక కొలిక్కి తీసుకరావాలని ఎక్కడైనా సందేహాలు తలెత్తితే తమ దృష్టికి తీసుకరావాలని చెప్పారు. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఇతర అధికారులు రాష్ట్రస్థాయి నుండి హాజరుకాగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మిషన్ పరివర్తన్

### అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

గంజాయి సేవించి పట్టుబడిన 70 మంది యువకులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నల్గొండ జిల్లాను మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమం అని అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లాను గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నల్గొండ సబ్ డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దాదాపు 70 మంది గంజాయి సేవించి పట్టుబడిన యువకులకు వారి తల్లి దండ్రుల సమక్షంలో గంజాయి సేవిస్తే ఆరోగ్యంపై పడే ప్రభావం దాని వల్ల కలిగే దష్పరిమాణాలు, నష్టాల గురించి డాక్టర్ సైకియాట్రిస్ట్ శివకుమార్‌చే జిల్లా పోలీసు కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సమా వేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్‌లో భాగంగా గంజాయి డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా జిల్లాను ఏర్పాటు చేయుటకు ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని గాంజా విక్ర యించిన, సేవించిన అక్రమ రవాణా చేసిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ గంజాయి యుక్త వయసులో సేవించి దానికి అలవాటు పడి మీ యొక్క భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులపై బాధ్యత ఉందని అన్నారు. ఒకసారి గంజాయి డ్రగ్స్‌కి అలవాటు పడితే ఆర్థికంగా ఆరోగ్యంపై అనేక రకాలు గా ప్రభావం పడుతుందని అన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి విక్ర యించిన రవాణా చేసిన సేవించినట్లు తెలిస్తే వెంటనే డ్రగ్ కంట్రోలర్ నెంబర్ 8712670266 కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసియర్బి డీఎస్పీ సైదా, నల్లగొండ 1 టౌన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, 2 టౌన్ సిఐ డానియల్, ఆర్ఐ సంతోష్,ఎస్ఐలు సైదా బాబు, మానస, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు మాల మహానాడు నేడే భారత్ బంద్

*నాగార్జునసాగర్ 20 ప్రభాతవార్త*

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ కుల, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు నేడు భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర నాయకులు నందికొండ మున్సిపాలిటీ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని కేంద్ర ప్రభుత్వం కులాల వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు వర్గీకరణ చేశారని తదుపరి ఎన్నికల్లో నరేంద్ర మోడీకి దళితులు తగిన గుణపాఠం చెబుతారని వర్గీకరణ తీర్పును అత్యున్నత న్యాయస్థానం పున:సమీక్ష చేయాలని కోరారు. నేడు జరిగే భారత్ బంద్‌లో ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ఉద్యోగ విద్యార్థి సంఘాలు, మహిళ సంఘాలు పాల్గొనాలని ఆయన కోరారు.



# డిపిఆర్‌ను ఆమోదించేవరకు పోరాటం ఆగదు

...బండల శ్రీశైలం

<u>చండూరు/గట్టుపల,20ఆగష్టు,ప్రభాతవార్త:</u>

నల్లగొండ జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఫ్లోరైడ్ ప్రాంతాలై మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగు నీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు మా పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం గట్టుప్పల మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2016లో జివో ఎంఎస్ 107 ద్వారా అప్పటి ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టిఎంసి చొప్పున 60రోజుల్లో 30 టిఎంసిల నీరు సింగరాజుపల్లి, గొట్టిముక్కల,చింతపల్లి,లక్ష్మణాపురం ,శివన్నగూడెం రిజర్వాయర్‌లను నింపి మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగు నీటు అందించి అభివృద్ధి చేయాలని నిర్ణయించినప్పటికీ కీలకమైన డిపిఆర్‌ను ఆమోదించకపోవడం,పర్యావరణ అనుమతులకోసం లేఖ రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు.ప్రాజెక్టులకు పర్యావరణ,అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్‌ను ఆమోదించి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తయ్యే




వరకు సిపిఎం దశలవారి పోరాటాలు నిర్వహిస్తుందని,ఈ ప్రాంతాలకు సాగు త్రాగునీరు అందించేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. లేనిఎడల ఆంధోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గట్టుప్ప మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటి సభ్యులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు,కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ,ముసుకు బుచ్చిరెడ్డి,కర్నాటి యాదయ్య,పసుపుల చెన్నయ్య, వాయిల్ల శంకరయ్య,కిన్నర భిక్షమయ్య, గుంటూరు విశ్వనాథం,నల్లవెల్లి భిక్షం, బొబ్బల చంద్రయ్య, ఎండి రబ్బాని,దుబ్బాక శంకరయ్య, పసుపుల రాములు,తిరుపతయ్య,మంగ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించిన ఏపిడి బాలకృష్ణ

<u>చింతపల్లి,20ఆగష్టు,ప్రభాతవార్త:</u>



చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో సోమవారం గుర్తు తెలియని దుండగులు చెట్లు నరికి తరలించిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో వార్త పత్రికలో " పల్లె ప్రకృతివనంలో చెట్లు నరికివేత " అనే శీర్షికతో నల్లగొండ జిల్లా ఆర్డీఏ ,దేవరకొండ క్లస్టర్ ఏపిడి బాలకృష్ణ మంగళవారం ఎంపిడివో సుజాతతో కలిసి పల్లె ప్రకృతివనాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు.పల్లె ప్రకృతివనంలో 2వేల మొక్కలను సంరక్షించారని,వాటి గురించి ఎంపివో,ఏపివోలను అడిగి తెలుసు కున్నారు. అందులో 85 ఏపుగా ఎదిగిన చెట్లను నరికి తరలించు కుపోయారని తేల్చేశారు.నరికిన చెట్ల విలువ 9,540 ఉంటుందని నిర్ధారించారు. పల్లె ప్రకృతివనం మొదలు పెట్టిన నుండి ఇప్పటివరకు అయినటువంటి వ్యయం,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.జరిగిన సంఘటనపై వాటి వివరాలను సేకరించి పూర్తి నివేదికను నల్లగొండ డిఆర్‌డిఏ పిడి శేఖర్‌రెడ్డికి తెలియజేస్తామని అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలోని చెట్లను నరికి తరలించిన వారిని త్వరలో గుర్తించి వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిడివో సుజాత,ఎంపివో ప్రవీణ్ శ్రీధర్,ఏపివో శౌరిరెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ ఫకీర, పంచాయతీ సెక్రటరీ ఓర్సు సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవం తీసుకవచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే

డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** పారిశ్రామిక విప్లవాన్ని తీసుకొచ్చి దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసిన రాజీవ్ గాంధీకే దక్కుతుందని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా మంగళవారం నల్గొండలోని హైదరాబాద్ రోడ్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్‌తో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్భావన యాత్ర మొదలు పెట్టడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. దేశ యువతకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి అని ఆయన ఆశయ సాధనతో ముందుకు పోతున్నామని అన్నారు. ఆనాడు రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేయడంతో నేడు దేశం అభివృద్ధిలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, జూలకంటి శ్రీనివాస్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య,




జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమణిరెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బీసం కరుణాకర్‌రెడ్డి, ఇంతియాజ్, గురిజ వెంకన్న, దుబ్బ అశోక్, సుందర్, మామిడి కార్తీక్, పాదం అనిల్, దాసరి విజయ్, వడ్డేపల్లి కాశీరాం, పిల్లి గిరి, అంజయ్య, సదాలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి

<u>నకిరేకల్ 20 ప్రభాతవార్త</u>

పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నాడు నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు అనారోగ్యంతో బాధపడి చికిత్స పొంది ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన 214 లబ్ధిదారులకు 72 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, నకిరేకల్ మండల అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, కట్టంగూర్ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.






## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

<u>మునుగోడు,20ఆగష్టు,ప్రభాతవార్త:</u>



మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో మంగళవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుఏలు ఆరేళ్ల సైదులు మాట్లాడుతూరాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాలకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం పాటుపడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ నాయకులతంతా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో దోటి నారాయణ,మాదగోని రాజేష్‌గౌడ్,తాటికొండ సైదులు, నకరికంటి యాదయ్య, నడిపెల్లి యాదగిరి, శిరస్సు మల్లయ్య,కుంభం చెన్నరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సిఎం సహాయనిధి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

<u>కట్టంగూర్, ఆగష్టు 20,ప్రభాతవార్త</u>



నిరుపేద కుటుంబాలపాలిట ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక వరమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం ఆయన నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలంలో కట్ టంగూర్ మండలానికి సంబంధించిన సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సి ందిగా ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం సూచించారు. ఈకార్య క్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి కొండ లింగస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుట్టా నర్సి ంహారెడ్డి పాల్గొన్నారు.

## రుణమాఫీ వినతుల స్వీకరణ పర్యవేక్షణ

<u>ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :</u>

రైతులు రుణమాఫీపై స్వీకరిస్తున్న వినతులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ రఘునాథపల్లి మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులకు భరోసా ఇస్తూ ప్రతీ మండలంలో ఒక వ్యవసాయశాఖ అధికారిని నియమించడం జరిగిందని, రైతులు కలిసి తమ సమస్యను పూర్తిగా వివరించాలన్నారు. రుణమాఫీలోని సాంకేతిక సమస్యలు పరిశీలిస్తున్నామని, అందువలన రుణమాఫీ రాలేదని ఆందోళన చెందరాదని ధైర్యం చెప్పారు. ప్రతీ రైతుయొక్క సమస్యను పరిష్కరించే వరకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

## మృతుడి కుటుంబానికి అమిత్‌రెడ్డి ఆర్థిక సహాయం

**చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని రవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా సోమవారం విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి మృతుడి కుటుంబానికి ట్రస్టు ద్వారా పంపించిన రూ. 20వేల నగదును ట్రస్టు సభ్యులు, పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా నాయకులు కోనేటి యాదగిరి, పల్లపు బుద్దుడు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు నాయకులు ట్రస్టు సభ్యులు జనపాల శ్రీను, ఉయ్యాల నరేష్, మహేష్, పల్ల



జనార్ధర్, బొడ్డు శ్రీను, రూపని భిక్షం, కురుపాటి లింగయ్య, మర్రి శ్రీకాంత్, మర్రి రమేష్, పందుల గోపాల్, సుంకరి శేఖర్, మర్రి మహేష్, గంగాపురం లక్ష్మణ్, మేడబోయిన శ్రీను, రూపని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ శరత్ వైద్య ఖర్చులకు నగదు అందజేత

**చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

చిట్యల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యుల్లో ఒకరైన లారీ డ్రైవర్ బొజ్జ శరత్ గత కొంతకాలంగా వెన్నుపూస సమస్యతో బాధపడుతూ ఇటీవల ఓ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. స్పందించిన అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఆగ్రామంలోని శరత్ నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించి, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితులు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సలహాలు పాటిస్తూ త్వరగా నయం చేసుకోవాని సూచించారు. అనంతరం అసోసియేషన్ తరుపున వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేల నగదును ఆర్థిక సాయంగా అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్య



నారాయణ, ఉపాధ్యక్షుడు పాకాల ఉపేందర్, కోశాధికారి పాలకూరి రాకేష్, సభ్యులు మెట్టు అచ్చాలు, వలిగొండ సత్యనారాయణ, మెట్టు నాగశంకర్, నందిపాటి మహేష్, వొంగూరి మల్లేష్, ఈరమల్ల బాలరాజు పాల్గొన్నారు.




## శంభులింగేశ్వరునికి ప్రత్యేక అభిషేకములు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త**



కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా ఎంతో మంది భక్తులకు ఇష్టదైవంగా వారి స ంకల్పా లను నెరవేరుస్తున్న మండలం లోని చిన్న నారాయణ పురం గుట్టపై గల స్వయంభువు శ్రీశ్రీ ముద్ద శంభులింగేశ్వర స్వామికి శ్రావణ సోమవారం సందర్భంగా ఆలయంలో విశేష అభిషేకములు, ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన మొడ్రన్ టైలర్స్ ప్రొప్రయిటర్ కొత్తకొండ మహేశ్ కుమార స్వాతిలు ప్రత్యేక పూజలలో పాల్గొని ఆలయ అభివృద్ధికి రూ.5116/- విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



భారతదేశ అభ్యున్నతికి దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికి, అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహానీయుడు రాజీవ్ గాంధీ తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏర్పుల నరసింహ, పొట్లపల్లి రవి, మునుకుంట్ల భిక్షం, వెంకన్న, ఈదయ్య, లింగయ్య, బాలరాజు, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**చిట్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసి ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగుడి ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న, కౌన్సిలర్లు పెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, నాయకులు గంగాపురం గణేష్, బట్టు ఐలేష్, సాగర్ల గోవర్ధన్, ఏళ్ల వెంకట్‌రెడ్డి, జంపాల వెంకన్న, పాలశివ, రెముడాల మధు, బుర్ర కృష్ణ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారం పిఆర్‌టియుటిజితోనే సాధ్యం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుటిజి అధ్యక్షుడు డా॥విలుముల బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నాయకత్వంలో నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గురుకులాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరూ పిఆర్‌టియు తెలంగాణ సంఘంలో సభ్యత్వం తీసుకుని సమస్యల పరిష్కారానికి పోరాడే సంఘంకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐక్య గురుకులాల కన్వీనర్ గాదె లింగస్వామి, ప్రధాన కార్యదర్శి కొనిదల శంకర్, గౌరవ అధ్యక్షుడు కందిమల్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.యాదగిరి రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కళింగ చారి, ఆదిమల్ల మణిరాజు, యం.డి.ఇమాంకరీం, ఇరుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలపాలిట వరం సిఎం సహాయ నిధి

**చిట్యాల, ఆగస్టు 20,ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట వరమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం చిట్యాల మండలాన్ని వివిధ గ్రామాలకు చెందిన 214 మంది తదితరులకు మంజూరైన రూ. 72లక్షల విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్య క్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి,పార్టీ మండల పట్టణ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనారాయణ, జడల చిన్నమల్లయ్య యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న, మారగోని ఆంజనేయులు, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.



## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**నకిరేకల్ 20 ప్రభాతవార్త**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న షేక్ బిజన్ బీ కుమార్తెను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో మరణించిన సామ లక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవలే అనారోగ్యంతో మరణించిన సామ కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, చెవుగోని శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ శాస్త్రీయ ఆలోచన దినోత్సవం

**నకిరేకల్ 20 ప్రభాతవార్త** మంగళవారం 2013లో సైంటిఫిక్ ఆలోచన, హేతువాద దృక్పథం ప్రచారం చేసిన మహా మనిషి నరేంద్ర దాభోల్కర్‌ని ప్రశ్నించే తత్వాన్ని వ్యతిరేకించే దుండగులు హత్య చేశారు. ప్రశ్నించడం సైన్స్ అభివృద్ధికి ఆయువుపట్టు. ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ సభ్య సంస్థలు, మహారాష్ట్ర అంధ శ్రద్ధ నిర్మూలన సమితితో కలిసి శాస్త్రీయ దృక్పథ ప్రచారంలో ఈరోజును నరేంద్ర ధావోల్కర్ జ్ఞాపక దినోత్సవంగా చేసుకుంటున్నాం.

**రాజ్యాంగ విలువలను గుర్తు చేద్దాం :** మన నూతన విద్యా విధానం (2021) ఇంత వరకు నిరూపణ లేని అంశాలను విద్యార్థులకు బోధిస్తున్నది. ఐఐటి మండి (హిమాచల్ ప్రదేశ్) తన ఇంజనీరింగ్ కోర్సుల్లో పునర్జన్మలు అధి భౌతిక విద్య ప్రవేశపెట్టింది. ఈ అంశాలను ప్రతి సంవత్సరం సమీక్షించ దానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మన ప్రజారోగ్యం, మన సమాజ పురోగతి విద్య మీద శాస్త్రీయ దృక్పథం మీద ఆధారపడి ఉందని ప్రజల కు అవగాహన కలిగేలా కృషి చేస్తున్నామని జన విజ్ఞాన వేదిక తెలంగాణరాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్‌గాంధీః మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి



**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 20:**

సాంకేతిక రంగాన్ని అభివృద్ధి పరిచింది రాజీవ్‌గాంధీ అని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వ ర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం మాట్లాడుతూ అతి చిన్న వయస్సుల్లోనే రాజీవ్ గాంధీ ప్రధాని అయ్యారని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించారన్నారు. 11986లో జవహర్ నవోదయ విద్యా విద్యాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యను అందించే విధంగా నాఈడే కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, తక్కేళ్లపల్లి సైదులు, నకిరే కంటి సైదులుమాదిగ, పాంపాటి శ్రీనివాసులు, గడ్డం రమణయ్య, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, నామిని సుధాకర్, వర్కాల మల్లారెడ్డి, చందునాయక్, ఒట్టికొట్టి శ్రీనివాస్, గార్లపాటి గోవర్ధన్, మొసంగి వెంకటేశ్వర్లు, గోపిశెట్టి వెంకన్న, దుండిగల నర్సింహా, రావుల వెంకటేశ్వర్లు, యడవల్లి రాంబాబు, అంజయ్య, కొంగరి రవి, కృష్ణ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్ధాలకు బానిస కావొద్దు

## - సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధనుంజయనాయుడు

**నేరేడుచర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త**

యువతీ యువకులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్‌లో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ సూరా్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీనుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ యువత సామాజిక బాధ్యతతో జీవించాలని అన్నారు. చిన్న వయసులోనే క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమైన 34కారణాలలో ధూమ పానం, మద్యపానం, వాయు కాలుష్యం , గంజాయిలాంటి మహమ్మారే కారణ మని కాబట్టి గంజాయి, ధూమపానంలాంటి వాటికి ఎవరు వెళ్లకూడదని ఒకవేళ ఈ అలవాటు ఎవరికైనా ఉన్నా ఈ కాలుష్యానికి దూరంగా ఉండా లని, వాయు కాలుష్యం జరగకుండా జాగ్రత్త వహించా లని, ధూమపానం వల్ల తాగే వారికి కాకుండా పక్క వారిపై కూడా ప్రభావం చూపుతుందని, వాతా వరణ సమతుల్యత దెబ్బ తినడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతుందని, అందువల్ల నేటి యువత మొక్కలు నాటే పనిని చేపట్టాలని, పట్టణ ప్రాంతంలో, గ్రామీణ ప్రాంతాలలో విస్తారంగా మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, వర్షా లు పడతాయని యువత ఆ వైపు ఆలోచన చేయాలని ఆయన కోరారు.



# రాజీవ్ అశయ సాధనకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలి: ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త**

భారతదేశ మాజీ ప్రధాని, దివంగత కాంగ్రెస్ నేత రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పార్టీ శ్రేణులు స్థానికపార్టీ కార్యాల యంలో అయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. రౌండ్ వద్ద ఉన్న రాజీవ్ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్‌లు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి సుస్థిరపాలన, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. రాజీవ్ అశయ సాధనకు పార్టీ శ్రేణులంతా ఐక్యతతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్,



డిసిసి ప్రధానకార్యదర్శి బాలు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, పట్టణ అధ్యక్షులు చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంజన్న వర్ధంతి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

ప్రజల పాటల ఉద్యమ నాయకుడు, ప్రజానాట్య మండలి రథసారధి కామ్రేడ్ కారుపోతుల అంజన్న 28వ వర్ధంతి ఘనంగా మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కామ్రేడ్ కారు పోతుల అంజన్న కల కల కోసం కాదు ప్రజల కోసమని తన పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహనీయుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కందుకూరి సోమయ్య, దళిత రాష్ట్ర బహుజనుల నాయకులు కందుకూరి ప్రవీణ్, రాష్ట్ర నాయకులు పోరెల్ల లక్ష్మయ్య, దుస్స రామ్మూర్తి, జేరిపోతుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ శిక్షణ తరగతులు రద్దు చేయాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్, గుండాల, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న హరివిల్లు జాయ్ ఫుల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ప్రభుత్వం రద్దు చేయాలని పలు ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పలు ఉపాధ్యాయులు మాట్లా డుతూ.. ఇలాంటి శిక్షణ తరగతులను వేసవికాలంలో నిర్వహిస్తే బాగుంటు ందని, ప్రస్తుతం ప్రభుత్వ పని దినాలలో నిర్వహిస్తే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వారు కోరారు. శిక్షన తరతులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.రవీందర్ రెడ్డి, కట్ట రమేష్, జంపాల రాజు, ఉమాదేవి, కే.రవీందర్, ఎల్లయ్య, కరుణాకర్, ప్రమీల, వీరేశం పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ సస్పెండ్

**నాగారం 20 ప్రభాతవార్త**

నాగారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షఫీని మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ అసిస్టెంట్‌పై ఉద్యోగులు పలు ఆరోపణలు చేయడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ ఆరోపణలు రుజువు కావడంతో అతనిపై చర్యలు తీసుకున్నారు.

# పేదలకు అండగా ఉంటాం

## ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



పేదలకు ఎప్పుడూ అందు బాటులో ఉంటూ వారికి అండగా ఉంటామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మంగళ వారం ఉదయం నకిరేక ల్‌లోని క్యాంపు కార్యా లయంలో చిట్యాల మండ లంలోని వివిధ గ్రామాల వారికి సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 9.60లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని చెప్పారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాని సూచిం చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ, జిల్లా నాయకులు ఆవుల యాదయ్య, మాజీ సర్పంచి కక్కిరేణి బొందయ్య, దేవాలయ చైర్మన్ మాద గోని ఆంజ నేయులు, చిట్యాల పట్టణాధ్యక్షులు చిన్నమల్లయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ,నాయకులు బీరం రత్నారెడ్డి, అంతటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయం నందు సమీక్ష సమావేశం

**కేతేపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మండల పరిషత్ కార్యాలయం కేతేపల్లి నందు గ్రామపంచాయతీ ఓటర్ జాబితా వార్డ్ వైస్ మెర్జింగ్ చేయుట, శిథిలవస్థలో ఉన్న ఇండ్లు గుర్తించి ఖాళీ చేయుట, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొనుట శానిటేషన్, సీజనల్ వ్యాధులు, ఫీవర్ సర్వే, వాటర్ సప్లై, ప్లాంటేషన్, ఎల్‌ఆర్‌ఎస్, రుణమాఫీ మరియు ఈజిఎస్ పారామీటర్స్‌పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశంలో ఎంపిడివో, తహశీల్దార్, ఎంపిఓ, ఏఈ ఎంబి, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ మదుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఉపాదిహామి పనులపై సామాజిక తనిఖీ

**మోతె,20ఆగష్టు,ప్రభాతవార్త:**



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఆంజనేయులు ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబందించిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనికీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సామాజిక తనిఖికి అడిషనల్ డిఆర్‌డివో శిరీష హాజరై మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో చేపట్టిన ఉపాదిహామీ పనులపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో అన్ని ఉపాధి పనులలో అవకతవకలు జరిగాయని,ఆయా గ్రామాలలో రూ.1,23,000 పెనాల్టీలు, రూ.2,64,255లు రికవరీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ,టిఏలు,పంచాయతీ కార్యదర్శుల నుంచి రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏవివో లింగారెడ్డి, ఏపిఎం ఆషారాణి, అంబుడ్స్‌మెన్ లచ్చిరామ్ నాయక్,ఎస్సార్పి సాంబశివ చారి,ఎపివో నగేష్, టిఏలు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఆయకట్టులో వరినాట్ల సందడి

మొదటి పేజీ తరువాయి



మంది రైతులు మాత్రమే నారుమడులు పెంపకానికి వడ్లను చల్లారు. సాగు నీరు విడుదల చేసినప్పటికీ నాటుకు అనుకూలమైన వరి నారు అందుబాటులో లేకపోవడంతో నాటు పెట్టడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. ఆయకట్టుకు నీరు విడుదల కావడంతో నాటుకు సిద్దంగా ఉన్న రైతులకు కూలీలతో కొరత తీవ్రంగా ఉంది. గతంలో ఆయకట్టు ప్రాంతం నుండి కూలీలు వలస వచ్చి నాట్లు పెట్టేవారు కానీ ఈ సంవత్సరం రాకపోవడంతో డిమాండ్ తిరిగి కూలీ రేట్లు కూడా పెంచుతున్నారని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులుడ్రమ్ సీడర్ లాంటి యంత్రాలతో నాటు పెట్టుకుంటున్నప్పటికీ



కొంత మంది వడ్లను చల్లి సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సరైన వర్షాలు కురవక పోవడంతో ఇంకా వేడి వాతావరణంతో నిండి ఉండటం వలన వరి సాగుకు నీరు అధికంగా అవసరమవుతుంది. ఇంకా కాలువ చివరి భూములకు సక్రమంగా నీరందడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులకు ఫీడర్ ఛానల్ లేకపోవడంతో సాగర్ కాలువ ద్వారా ఇంకా చెరువుల్లోకి సక్రమంగా నీరు రాక చెరువుల కింద రైతులు పూర్తి స్థాయిలో పొలం పనులు చేపట్టలేకపోతున్నారు. ఇప్పటి వరకు ఆయకట్టులో సుమారు 50శాతం వరి నాట్లు పూర్తి అయి ఉండవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. వివిధ కారణాలతో ప్రాజెక్ట్‌ల నుండి నీరు విడుదల అవుతున్నప్పటికీ వరి నాట్లు పనులు మందకొడిగా సాగుతూ ఉన్నాయి. ఇంకా నెలలో వరినాట్లు పూర్తయ్యే అవకాశం కనిపిస్తుంది.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో వినియోగదారులందరికి నాణ్యమైన మెరుగైన విద్యుత్ అందించాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఈ మేరకు మంగళవారం విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఎలాంటి విద్యుత్ కొరత లేకుండా చూడడంతో పాటు, లోఓల్టేజి సమస్యను నివారించి అవసరం ఉన్న చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలన్నారు. సమస్యలు తలెత్తితే వెంటనే సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అందుకోసం ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందని సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సమావేశంలో



డిఇ శ్రీనివాస్‌సుధీర్‌కుమార్, ఎడిఈ కోడిరెక్క రవికుమార్, ఎఇలు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, అమర్‌సింగ్‌నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంతో ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి మూడు నెలల్లో క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది. అనధికార లేఅవుట్లను క్రమబద్దీకరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వము ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రానున్న మూడు నెలల్లో ప్రక్రియను పూర్తి గావించనున్నట్లు అధికారులు అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నాలుగైదు సంవత్సరాలుగా దరఖాస్తుదారులు సమస్యల పరిష్కారానికి ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనధికార లేఔట్లను క్రమబద్దీకరించేందుకు గత ప్రభుత్వము చర్యలు చేపట్టింది. 2020 ఆగస్టులో లేఅవుట్ క్రమబద్దీకరణ స్కీం ప్రవేశపెట్టింది. ఈ స్కీం కింద అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. నాగార్జునసాగర్ మున్సిపాలిటీని మినహాయిస్తే మొగిలిన 18 మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నాయి. ఆలేరు మున్సిపాలిటీలో 5,124 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మోత్కూర్‌లో 3,650 మంది, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 7,346 మంది, చౌటుప్పల్ మున్సిపాలిటీలో 16,251 మంది, భూదాన్ పోచంపల్లి 14,682 మంది, కోదాడ మున్సిపాలిటీలో 18,657 మంది, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 3,126 మంది, హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో 4,414 మంది, తిరుమలగిరి మున్సిపాలిటీలో 6000 మంది, సూర్యాపేట మున్సిపాలిటీలో 26,453 మంది, చండూరు మున్సిపాలిటీలో 3,619 మంది, చిట్యాల మున్సిపాలిటీలో 3,208 మంది, నకిరేకల్ మున్సిపాలిటీలో 6,951 మంది, హాలియా మున్సిపాలిటీలో 3,418 మంది, దేవరకొండ మున్సిపాలిటీలో 5,022 మంది, మిర్యాలగూడ మున్సిపాలిటీలో 14,313 మంది, నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో 36,115 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మొత్తంగా 18 మున్సిపాలిటీలలో 1,85,341 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 260 మంది ఫీజు చెల్లించారు. 2,588 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. 1,82,473 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో మరో లక్ష మంది వరకు ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ సమస్యలన్నీ ఒకటొకటిగా మూడు నెలల కాల వ్యవధిలో పరిష్కరించేందుకు అధికార యంత్రాంగము దృష్టి సారించింది. ఇప్పటికే పరిశీలించిన దరఖాస్తుల్లో డాక్యుమెంట్లు లేనివి, డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాల్సినవి, క్రమబద్ధీకరణకు అన్ని అనుకూలంగా ఉండి ఫీజు చెల్లించాల్సినవి ఉన్నాయి. దీంతో పరిష్కారానికి సమయం తీసుకునే అవకాశం ఉంది. సూర్యాపేట జిల్లాలో 58,650 దరఖాస్తులు రాగా 97 మంది క్రమబద్ధీకరణకు ఫీజు చెల్లించారు. 1,790 దరఖాస్తులు తిరస్కరణకు గురికాక 56,743 దరఖాస్తులు పలు దశల్లో ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 72,646 మంది దరఖాస్తులు చేసుకోగా 469 మంది దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. 72,014 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 54,045 దరఖాస్తులు రాగా 329 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. 53,716 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయి. గతంలో కొంతమంది డాక్యుమెంట్స్ సమయంలోపల అప్లోడ్ చేయలేదు. కొంతమంది మాత్రమే అప్లోడ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ వైబ్సైట్ ద్వారా డాక్యుమెంట్స్ సబ్మిట్ చేసేందుకు అవకాశం కల్పించింది. ఫీజు చెల్లించి డాక్యుమెంటేషన్ చేసుకుంటే దరఖాస్తులను పరిశీలించి క్రమబద్ధీకరించనున్నారు. ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించడంతో ఒకవైపు ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూరడంతో పాటు సమస్యలు పరిష్కారం కానున్నాయి.

## ఎల్ఆర్ఎస్ పథకంలో 919 దరఖాస్తులు పరిశీలన

మేళ్లచెరువు ఆగస్టు 20 ప్రభాతవార్త



మండలంలోని మేళ్లచెరువు, హేమ్లతండా, కందిబండ, వెంకట రామాపురం, రేవూరు, రామాపురం, రాగాపురం, యతిరాజపురంతండ, ఎర్రగట్టు తండలలో ఎల్ఆర్ఎస్ లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం పథకంలో 919 దరఖాస్తులు మంగళవారం పరిశీలించే కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ తెలిపారు. 914 మంది ప్లాట్లు అనుమతి కోసం, 5 లే అవుట్లు అనుమతి కోసం దరఖాస్తుల మేరకు గ్రామాలలో రెవిన్యూ అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు, ఇరిగేషన్ అధికారుల బృందం పరిశీలిస్తున్నామని ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్న ప్లాట్లకు, లే అవుట్లకు అనుమతులు ఇస్తామని అన్నారు. వెంకట రామాపురంలో పరిశీలించే కార్యక్రమంలో ఎంపివో తిరునగరు గోపి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్‌తోపాటు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పెళ్లిరోజు వేడుకలు

చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, డైరెక్టర్లు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, నర్సింహా, ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్‌శర్మలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అర్చకులు సుధాకర్ శర్మ ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం అందించారు.

## బేషరతుగా రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చేయాలి

పెద్దవూర, ఆగస్టు 20 ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి ఆదేశాల మేరకు మండలాధ్యక్షులు ఏరుకొండ నరసింహ ఆధ్వర్యంలో పెద్దవూర మండల కేంద్రంలో ఎటువంటి షరతులు లేకుండా బేషరతుగా రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల హామీ నట్టేట ముంచాయి. ఏ షరతులు లేకుంటే భారతీయ జనతా పార్టీ మిమ్ములను నిద్రకూడా పోనియ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఏరుకొండ పద్మ, నియోజకవర్గ నాయకులు పాల్తి శంకర్ నాయక్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు జూలకంటి మట్టారెడ్డి, మండల నాయకులు పల్లబోయిన ఆంజనేయులు, కళామండలి స్టేట్ మెంబర్స్ కోమల వెంకటేశ్వర్లు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు దేగావత్ జగన్ నాయక్, రమావత్ సుమన్, మండల నాయకులు చందా వెంకట్‌రెడ్డి, శంకర్ యాదవ్, రైతులు పాల్తి, రఘునాయక్, పాల్తి కోటేష్ నాయక్, రాందాసు ఏరుకొండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా వడ్డెమాను కీర్తి

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మండల వ్యవసాయ అధికారిగా వడ్డెమాను కీర్తి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన వ్యవసాయ అధికారిని స్వప్న భూసార పరీక్ష కేంద్రం రాజేంద్రనగర్‌కి బదిలీపై వెళ్లగా ఆమె స్థానంలో భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సాంకేతిక వ్యవసాయ అధికారిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

# ఫైనాన్స్ సొమ్ము ఎగ్గొట్టేందుకు లారీ దొంగతనం డ్రామా

## విచారణలో వెలుగు చూసిన అసలు నిజం

## -వివరాలు వెల్లడించిన సిఐ వీరబాబు

*మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త*



ఫైనాన్స్ సొమ్ము ఎగ్గొట్టెందుకు లారీ దొంగతనం అయినట్లు తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిని మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులుఅదుపులోకి తీసుకున్నారు. మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం వెంకటా్ర దిపా లెంపంచాయతీ పరిధిలోని దుర్గానగర్‌కు చెందిన బందారపు నాగార్జున లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొద్ది నెలల క్రితం ఓ ప్రైవేట్ ఫైనాన్స్ లో(టిఎస్05యూసి5577) లారీని కొనుగోలు చేశాడు. నెలకు రూ.54 వేలు కిస్తీ చెల్లించలేక లారీ దొంగతనం అయినట్లు నమ్మించి ఫైనాన్స్ ఎగొట్టేందుకు ప్లాన్ వేశాడు. అనుకున్న ప్రకారం మే 22న కాకినాడలో 30 టన్నుల ఇనుము లోడ్ చేసుకొని 23న మిర్యాలగూడకు వచ్చాడు. 25న లోడ్‌తో సహా పార్క్ చేసిన తన లారీ చోరికి గురైనట్లు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీస్ విచారణలో నాగార్జున నిందితుడుగా తేలింది. ఫైనాన్స్ సొమ్ము ఎగొట్టేందుకు సరుకుతో సహా లారీని తన బంధువుకి చెందిన బత్తాయి తోటలో దాచి ఉంచినట్లు తేలగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. లారీతో పాటు సరుకును స్వాధీనం చేసుకొని నిందితుని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్‌లున్నారు.



## అసంఘటిత కార్మికుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### -రాష్ట్ర వైస్‌చైర్మన్ గంగుల అంజలియాదవ్

*మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త*



అసంఘటితరంగ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అఖిలభారత అసంఘటితరంగ కార్మికులు ఉద్యోగుల సంస్థరాష్ట్ర వైస్‌చైర్మన్ గంగుల అంజలియాదవ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడకు వచ్చిన అమె ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని రౌండ్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం డివిజన్ బాధ్యులు చిలుకల మురళీయాదవ్, నాయకులు కెపిరాజులింగయ్య, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే భారత్ బంద్‌కు సహకరించాలి

### యేకుల సురేష్

*కొండమల్లేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:*



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్‌ను సమర్థిస్తూ ఆగస్టు 1వ తేదీన సుప్రీకోర్టు ఇచి ్చన తీర్పుపై దేశవా్యప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గాలు వివిధ బహుజన సంఘాలు వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ నేడు బుధవారం భారత్‌బంద్‌కు పిలుపు ఇవ్వడం జరిగిందని దేవరకొండ డివిజన్ మాలమహానాడు అధ్యక్షులు యేకుల సురేష్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగంలోని 341కింద ప్రచురించిన రాష్ట్రపతి ఉత్తర్వులు కలిసి షెడ్యూల్ కులాలు ఒక సజాతీయ తరగతిగా మారాయి. దీని ప్రకారం షెడ్యూల్ కులాలు, జాతులు లేదా తెగలను విభజించడం ఉప వర్గీకరణ చేయడం, పునర్విభజన చేయడం తద్వారా నిర్ధిష్ట కులం, కులాలకు రిజర్వేషన్లు కల్పించడానికి చట్టాన్ని రూపొందించే శాసన అధికారం రాష్ట్రాలకు ఉండదని తెలిపారు. రిజర్వేషన్లు కల్పించే ముసుగులో బలహీన వర్గాలకు మంచి చేస్తున్నామన్నా నెపంతో రాష్ట్రాలు రాష్ట్రపతి జాబితాను మార్చకూడదు. ఆరి ్టకల్ 341తో విభేదించకూడదు, రాష్ట్ర చర్య సదుద్ధేశ్యంతో ఉన్నా రాజ్యాంగంలోని నిర్ధిష్ట నిబంధనలను ఉల్ల్లంఘించినట్ల్లయితే ఆర్ి్టకల్ 142 ప్రకారం సుప్రీంకోర్టు తన అధికార పరిధిని ఉపయోగించి కుదరదన్నారు. దేవరకొండ డివిజన్ పరిధిలో విద్యా సంస్థలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రవాణా సంస్థ నిర్వాహకులు లారీ డీసీఎం యూనియన్లు, వైన్ అండ్ బార్ షాపులు, పెట్రోల్ బంకులు, కిరాణా వ్యాపార వర్తక సముదాయాలు, హోటల్స్, షాపింగ్ మాల్స్ వారు బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన

### షీటీమ్ ఎస్ఐ కోటేష్



*మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త*

విద్యార్థి దశ నుంచే బాలబాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ రువ్వ కోటేష్ అన్నారు. మంగళవారం స్థానిక కేఎల్‌ఎన్‌బాలికల కళాశాల విద్యార్థినిలకు ఫోక్స్ చట్టం, బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, ఎంవి చట్టం, ఎన్డిపిఎస్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒన్‌టౌన్ ఎస్ఐ శేఖర్, షీటీమ్ ఎఎస్ఐ తబిత, ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, డైరెక్టర్లు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 26న మున్సిపల్ పాలకవర్గ సమావేశం

*మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త*

ఈనెల 26న మిర్యాలగూడ మున్సిపల్ పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. ఈ మేరకుమంగళవారం కమిషన్‌కు వినతిపత్రాన్ని సమర్పించినట్లు పేర్కొన భార్గవ్ పట్టణంలో మలేరియా, డెంగ్యూ, టైపాయిడ్ తదితర విష జ్వరాలతోప్రజలు ఇబ్బందులుపడుతున్నారన్నారు. కాలువల పూడికతీత దోమల నివారణతో పాటు కుక్కల, కోతుల నియంత్రణకు అత్యావసర సమావేశంఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. గత సమావేశంలో పెండిగ్ సమస్యలతో పాటు ఇతర అంశాలపై సమావేశంలో చర్చ చేపట్టనున్నట్లు భార్గవ్ పేర్కొన్నారు.

## రైతు నేస్తాం ద్వారా మంచి ఫలితాలు

### -ఏడిఏ పోరెడ్డి నాగమణి



*మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త*

రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సలహాలు సూచనల ద్వారా మంచి దిగుబడులు సాధించాలనిమిర్యాలగూడ ఎడిఎ పోరెడ్డి నాగమణి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతు సంఘాల ప్రతినిధులతోకలిసి అమె వీక్షించి మాట్లాడారు. పంట సాగులో రైతులకు ఎదురయ్యే చీడపీడల గురించి రైతు వేదికల ద్వారా నేరుగా అవగాహన కల్పించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పు సైదులు, మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, ఎఇఓలు అజ్మీరా సైదులునాయక్, రమేష్‌నాయక్, షఫీ, అఫ్రీన్, నాయకులు ప్రవీణ్, చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్లు, అశీర్వాదం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ విజయవంతం చేయాలి

### తాళ్లపల్లి రవి

*మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 21న చేపట్టిన భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి కోరారు. మంగళవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ సుప్రీం తీర్పును నిరసిస్తూ ఈనెల 21న దేశ వ్యాప్తంగా ఉన్న పలు దళిత సంఘాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లుపేర్కొన్నారు. బంద్‌లో మాల, మాల ఉపకులాల ప్రజలు ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు,విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసి వేసి బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్, విద్యార్థి ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు రామారావునాయక్,సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

*మద్దిరాల, ఆగస్టు 20 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మాజీ ప్రధాని మంత్రి రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కల అవిల్లమల్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు నిరుపేదలక అండగా నిలిచిన అపద్బాంధవుడు భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ మండల అధ్యక్షులు వల్లపు రమేష్, ఏలేటి శ్యామ్ రెడ్డి, పాక అమృతమల్లు, పొన్నం వెంకన ్న, జాటోతు చెన్ను, మూరగుండ్ల వీరన్న సోహైల్, బాబురావు, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు సభ్యుత్వ నమోదు

పెన్‌పహాడ్,20ఆగష్టు,ప్రభాతవార్త:

మండలంలోని వివిద పాఠశాలల్లో పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు సంద్యాల వినోద్,నల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అనాజిపురం ,జెడ్పీహెచ్ఎస్ అనాజిపురం,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల దోసపహాడ్,జెడ్పీహెచ్‌వ్ అన్నారు.ప్రాథమిక పాఠశాల పొట్లపహాడ్,కెజిబివి పెన్‌పహాడ్,ఎంపిపిఎస్ సింగరెడ్డిపాలెం పాఠశాలల్లోని ఉపాద్యాయులకు 2024-25 సంవత్సరానికి గాను పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజి అధ్యక్షులు, మాస పత్రిక సంపాదక కమిటి సభ్యులు తంగేళ్ల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాద్యాయుల సమస్యలు సాధించడంలో పిఆర్‌టియు టిఎస్ సంఘం ఎల్లప్పుడూ చురకుగా పని చేస్తుందని,త్వరలో



పిఆర్సీ అమలు,పెండింగ్ డిఏల మంజూరు,క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు,మోడల్ స్కూల్స్ ఉపాద్యాయులకు బదిలీలు ,ప్రమోషన్‌లు,కెజిబివి ఉపాద్యాయులకు ఆప్షనల్ హాలీడేస్ వర్తింపు,కేర్ టేకర్‌ని ఏర్పాటు చేయడం తదితర సమస్యల సాధన కోసం రాష్ట్ర నాయకత్వంలో పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ,మామిడి వెంకటయనయ,రాష్ట్ర ఉపాధ్యక్షులు యరగాని లింగయ్య, రాచూరి కృష్ణయ్య,మండన్ కిరణ్,నయీమ్,సతీష్ ,స లీం,తదితరులు పాల్గొన్నారు.




# గరిడేపల్లి ఎస్ఐ గా నరేష్

గరిడేపల్లి,ఆగస్టు 20 ప్రభాతవార్త



గరిడేపల్లి ఎస్ఐగా చలికంటి నరేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఈట సైదులు బదిలీపై వెళ్లటంతో గరిడేపల్లిలో ఎస్ఐ 2 గా పనిచేస్తున్న చలికంటి నరేష్‌కు పూర్తి బాధ్యతలు అప్పచెపుతు ఆదేశాలు జారికావటంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2014 బ్యాచ్‌కు చెందిన నరేష్ మేళ్లచెర్వు, చివ్వెంల తదితర పోలీస్‌స్టేషన్‌లలో పనిచేశారు. బదిలీ అయిన ఎస్ఐ సైదులును ఎస్‌పి కార్యాలయానికి అటాచ్ చేసినట్లు తెలిసింది. ఈసందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నరేష్ మాట్లాడుతు జిల్లాలో అతి పెద్ద మండలమైన గరిడేపల్లిలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

# సాంకేతిక విప్లవ సారధి రాజీవ్‌గాంధీ

## కీసర సంతోష్‌రెడ్డి

మోతె,20ఆగష్టు,ప్రభాతవార్త:

సాంకేతిక విప్లవ సారధి ,దివంగత మాజి ప్రధాని రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం దివంగత మాజి ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్,టెలికమ్యూనికేషన్‌లను దేశానికి పరిచయం చేశారని,రక్షణ రంగంలో అత్యాధునిక ఆయుధాలను సమకూర్చి దేశ పురోభివృద్ధికి దోహదపడ్డారన్నారు. 1986లోనే నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజి జెడ్పీటిసి పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్



పులి ఈదయ్యగౌడ్,సామ వెంకట్‌రెడ్డి, మాజి మహిళా అధ్యక్షురాలు నంద్యాల అరుణమ్మ, గుండ్ల లక్ష్మారెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోరిపెల్లి విక్రమ్,కామళ్ల కోటయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ సామ పెద్ద వెంకట్‌రెడ్డి,మిక్కిలినేని పురుషోత్తంరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న,సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, చిరంజీవి,మేకల గురుకృష్ణ,సోమగాని జానకి రాములు,ఆయా గ్రామశాఖ అధ్యక్షులు ,మాజా సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయి ౕకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకుల ం,కార్యకం ్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

పెన్‌పహాడ్,20ఆగష్టు,ప్రభాతవార్త:



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలన మండలంలోని దూపహాడ్ గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే యువతకు మొట్టమొదటిసారిగా ఐటి టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కుతుందని ,పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ప్రధాని రాజీవ్‌గాంధీ అన్నారు.ఆయన ఆశయసాధనకోసం ప్రతి కార్యకర్త ,ప్రతి పౌరుడు కృషి చేయాలని తెలిపారు.ఈ కారక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు,నాయకులు పెద్దపోలు వెంకటేశ్వర్లు,బిట్టు భాస్కర్‌రావు, బొల్లెపల్లి ఉదయ్,పెద్ద పోలు సునీల్,చింతమళ్ల నవీన్,మాతంగి వెంకన్న,బిట్టు కోటేశ్వర్‌రావు,మాతంగి హుస్సేన్,గోపగాని లక్ష్మినారాయణ, ముదిగొండ వీరయ్య, గోపగాని శ్రీనివాస్,గోపగాని ఉపేందర్,రామినేని లింగయ్య,కీత రామకృష్ణ,మాతంగి ప్రవీణ్, గోపగాని సత్యం,గోపగాని సైదులు,మేక లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో దేశానికి ప్రధానమంత్రి అయి, టెలికామ్ రంగాన్ని పరిచయం చేసి ఎంతో మంది యువకులకు ఉద్యోగ కల్పన కృషి చేసి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపిన మహనీయులు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి నరసింహులు, మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, టౌన్ ప్రెసిడెంట్ బోరెడ్డి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ సోన్నాయిల రఘు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నుండి ఈసీఐఎల్ వరకు నూతన బస్సు ప్రారంభం

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పల్లె పహాడ్ గ్రామం మీదుగా ఈసీఐఎల్ నూతన బస్సును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చిన్ననాటి స్నేహితులు జాగిర్లపురం సతీష్, జాగిర్లపురం భూమయ్య, హరికృష్ణ, సత్యనారాయణ గతంలో ఎమ్మెల్సీకి బస్సు సౌకర్యం లేదని తెలపడంతో ఆయన సహకారంతో బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్లు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, రాములు, వినయ్, ఇంద్రపాలకృష్ణ, గిరి, భూశెట్టి అశోక్, గుంటి శ్రీను, తుపాకి బాలరాజు, రాగుల మహేష్, పట్టేపురం మధు, జూపల్లి ప్రభాకర్, మంత్రి రామచంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

# దోమల నివారణకై అవగాహన సదస్సు

## -పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని బోల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి, పల్లె దవాఖాన డాక్టర్లకు, సూపర్వైజర్లుకు, ఆశలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద మాట్లాడుతూ.. నీటి నిల్వలను ఎప్పటికప్పుడు ఖాళీ చేయించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ, ప్రజలతో కలిసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణారావు, జిల్లా అడిషనల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ రావు, డాక్టర్ యామిని శృతి, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

-పీహెచ్సీ లో

బొల్లెపల్లి పిహెచ్సిలో పనిచేసి బదిలీలో వెళ్లినటువంటి వైద్య సిబ్బంది శోభారాణి, అరుణ భాయి శ్రీవాణి, వంశీను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్లు మురళళి, తులసి, ప్రీతి కాంచన, నిఖిల్, విజయ, దివ్య, పర్యవేక్షణ అధికారులు రమాదేవి, రేణుక, విజయ, ప్రఫుల్ల పుష్ప, సురేష్ కుమార్, జెవిఎన్ రెడ్డి, అన్వర్, కిరణ్, వసూధ, కస్తూరి, వినోదం మహమూనా, సునంద తదితరులు పాల్గొన్నారు.



# సాయంతో పాటు ఆపదలో ఆదుకుంటూ సేవలో దూసుకెళ్తున్న గౌటె ఫౌండేషన్

## సోషల్ మీడియాలో గౌటె లక్ష్మణ్‌కు అందరి అభినందనలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట పట్టణ కేంద్రంలో గౌటే ఫౌండేషన్ సేవతో పాటు ఆపదలో సాయం చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. చైర్మన్ గౌటె లక్ష్మణ్ తన స్నేహితులు, ఆప్తులతో కలిసి గ్రామంలో ఫౌండేషన్ ద్వారా సేవా, సహకారంతో దూసుకెళ్తున్నారు. సోమవారం రాజాపేట మధిర గ్రామం బంటుగూడెంలో దండెంపై బట్టలు అరబెట్టే క్రమంలో ఇద్దరు మహిళలు స్వరూప, మచ్చ శారదలను తన వాహనంలో స్వయంగా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో బీర్ల ఫౌండేషన్ అంబులెన్స్ సేవలను లక్ష్మణ్ వారి ఇద్దరి ప్రాణాలకు అపాయం లేకుండా కష్టపడ్డారు. అందులో ఒకరి పరిస్థితి బాగాలేకపోవడంతో రూ.5వేలు సాయం చేసి హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి లక్ష్మణ్ తరలించాడు. హైదరాబాద్‌కు తరలించిన మచ్చ శారద కోలుకోవడం, భువనగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కర్రె స్వరూప ఆరోగ్యం మెరుగుపడడంతో లక్ష్మణ్ సంతోషం వ్యక్తం చేసాడు. గతంలో కూడా గౌటె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు స్పందించి ఆపదలో ఉన్న వారికి వెంటనే సేవలందించారు. మార్చి 18వ తేదీన రేణిగుంట పరిధిలోని సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా రేణిగుంటకు చెందిన దారలక్ష్మి ఆలయ మెట్లు ఎక్కే క్రమంలో కిందపడి తలకు గాయం కావడంతో గౌటె లక్ష్మణ్ ఫౌండేషన్ సభ్యులు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో తాత్కాలిక చికిత్స నిర్వహించి తన వాహనంలో గౌటె లక్ష్మణ్ రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు. అంతేకాకుండా బసంతాపురం గ్రామానికి చెందిన మెందు తిరుపతిరెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా సకాలంలో తన వాహనంలో ఆసుపత్రికి తరలించి తిరుపతిరెడ్డిని ప్రాణాపాయం నుండి కాపాడారు. లక్ష్మణ్‌తో పాటు సేవ చేసిన మెడిశెట్టి సురేందర్, గోళ్లేన నర్సిములు, కర్రె కనకయ్య, గౌటే భాస్కర్‌లను గ్రామస్తులు అభినందించారు. ఈ విషయం తెలిసిన పలువురు సోషల్ మీడియాలో గౌటే ఫౌండేషన్ సభ్యులు పూజ రాజు, గౌటే కృష్ణ, గౌటే భాస్కర్, గౌటే ప్రశాంత్, వరివడ్ల కనకయ్య, గుర్రం శ్రవణ్, దోమల ఆంజనేయులు, దోమల పాండు, గౌటే అరుణ్, దార్ల నరేష్, లక్ష్మణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ బాస్కరుని రఘునాథరాజు, మాజీ జడ్పిటీసీ మాజీ ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్,



గిరిబోయిన మల్కయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సంగు శేఖర్ రెడ్డి, లోడే మల్లేష్, జివీలికపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:



భారతరత్న రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు పురస్కరించుకొని మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌లో ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కుండే శివ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అలకుంట్ల దుర్గ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొరిగడి సాయి రామ్, నాయకులు గడ్డమీది సాయినాథ్, దిలీప్, అక్షయ్, సన్నీ, నాని తదితరులు పాల్గొన్నారు.

# కుంగ్ ఫు కరాటేలో బంగారు పతకం




ఆలేరు ప్రభాతవార్త:

3వ జాతీయ స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీలు చచరణ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగాయి. ఈ పోటీలలో ఆలేరు పట్టణానికి చెందిన విద్యార్థులు పాల్గొని తమ అత్యున్నత ప్రతిభ కనబరిచారు. స్పారింగ్, కటాస్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు టైగర్ కుంగ్ ఫు అకాడమీ రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ ఎం.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. జూనియర్ బాలికల కేటగిరీలో అగన్యా గోల్డ్ మెడల్ బాలుర విభాగంలో శ్రీ హర్ష, సూర్య తేజ, ప్రశాంత్, సిల్వర్ మెడల్ సాధించినట్లు అలాగే ఉజ్వల్, ఉద్విత్, సిద్ధార్థ్, జయంత్‌లు బ్రాస్ మెండల్స్ సాధించారని సీనియర్ స్పారింగ్ విభాగంలో సంజయ్ మొదటి బహుమతిగా గోల్ మెడల్ సబ్ జూనియర్ స్పారింగ్ విభాగంలో ఎండి ముజామిల్, ప్రణీత్ కుమార్, అభిరాజ్ గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించారి చీఫ్ ఇన్ స్ట్రక్చర్ దొడ్డి శ్రీను తెలియజేశారు. జాతీయ స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇచ్చినటువంటి దొడ్డి శ్రీనుని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# దేశానికి రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు పట్టణంలోని రహదారి బంగ్లాలో మంగళవారం రాజీవ్ గాంధీ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పావని, జిల్లా సెక్రెటరీ లక్ష్మి, నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, మండల అధ్యక్షురాలు పి.రజిత, మాజీ కౌన్సిలర్ మంజుల, అచ్చాలు, టౌన్ ప్రెసిడెంట్ స్వాతి, లహరి, పద్మ, ఉపేంద్ర, సంధ్య పాల్గొన్నారు.

# మూసీనది పరవల్లుతో రాకపోకలు బంద్

వలిగొండ ప్రభాతవార్త:




మూసీ పరిసర ప్రాంతాలతో పాటు ఎగువ ప్రాంతం హైదరాబాద్‌లో సోమ, మంగళవారాలలో కురిసిన భారీ వర్షాలకు మూసీనదిలోకి వరద నీరు అధికం కావడంతో మూసీ పరవల్లు తొక్కుతూ ప్రవహిస్తూ ఉంది. దీనితో వలిగొండ మండలంలోని సంగం గ్రామంలోని మూసీ నదిపై ఉన్న కాజ్‌వేపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ప్రజలు ఈ దారిగుండా రాకుడదని స్థానిక ఎస్ఐ డి.మహేందర్ లాల్ బారికేడ్స్ ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేసి దారి మళ్లించారు. ఎలాంటి అపవృతులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు

వలిగొండ ప్రభాతవార్త:

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ సమగ్ర అభివృద్ధి కోసం ప్రాణాలు అర్పించిన ప్రధానిలు ఇందిరా, రజీవ్‌లు అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, పబ్బు ఉపేందర్ బోస్, రేసు బుచ్చిరెడ్డి, ఎమ్మె లింగస్వామి, తుమ్మల యుగేందర్ రెడ్డి, కాసుల వెంకన్న, బత్తిని నాగేష్, కుందారపు కోమరయ్య, ఈతాప రాములు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాల్టీ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడకుండా జాగ్రత్తలు, శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కమీషనర్ యాకూబ్ పాషలు అన్నారు. పట్టణంలో మంగళవారం వర్షాకాలం అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ మందు పిచికారీ చేయడంతోపాటు నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్, ఫాగింగ్ చర్యలు పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌సె ్పక్టర్ అశోక్, సీనియర్



అసిస్టెంట్లు రంగా రావు, వార్డు ఆఫీసర్ నాగిరెడ్డి, ఆర్‌పి మంజుల, ఆశ వర్కర్ సబిత, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల బాలికలకు ఆటల పోటీలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలస్థాయి 14 అండ్ 17 సంవత్సరాలలోపు బాల బాలికల ఆటల పోటీలు ఈనెల 31లోగా నిర్వహించాలని వ్యాయామ ఉపాద్యాయుల సమావేశంలో నిర్ణయించారు. మంగళవారం ఎన్‌ఎస్పీ క్యాంప్ హైస్కూల్‌లో ఎస్‌జిఎఫ్ గేమ్ ్స విషయమై నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల ఆటల పోటీల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదానాయక్ మాట్లాడుతూ మండలస్థాయి ఆటల పోటీలు ఆగష్టు 31లోగా నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు సెప్టెంబర్ 15లోపు నిర్వహించాలని అందరు ఏకాభిప్రాయంతో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మఠంపల్లి ఎంఈవో చ త్రునాయక్, హెచ్‌ఎం బీరెలి ్ల శ్రీనివాసరెడ్డి,



వ్యాయామ ఉపాధ్యాయుడు దేవిశెట్టి రవి, నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

నేరేడుచర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని జగనాతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు, పెను ్నలు, పెన్సి ళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ ఈ లయన్స్ క్లబ్ సమాజ సేవ చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో స్వచ్ఛంద సంస్థగా మంచి గుర్తింపు తెచ్చుకుందని, దివ్యాంగులకు, నిరుపేదలకు ఆర్థిక సహాయం చేస్తూ చేయూతనందిస్తుందని పేర్కొంటున్నారు. విద్యార్థినీ, విద్యా ర్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సి ల్స్‌ను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పాఠశాల ఇంఛార్జ్ ప్రదానోపాధ్యాయులు జమీల,




గ్రామపంచాయితీ కార్యదర్శి అరుణశ్రీ, అంగన్వాడి టీచర్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

## సాదం పుల్లమ్మ కళావేదిక ప్రారంభం

నేరేడుచర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త




నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవీ విరమణ పొందిన అధ్యాపకులు సాదం ఆదినారాయణ సతీమణి సాదం పుల్లమ్మ స్మారక జ్ఞాపకార్థం నిర్మించినకళా వేదికను మంగళవారం ప్రారంభించారు. ఆదినారాయణ కుమారులు సాదం కోటేశ్వరరావు, సాదం శ్రీనివాసరావులు రూ.5 లక్షలు విరాళంగా ఇవ్వగా ఈ కళా వేదికను నిర్మించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాలయాల్లో వసతులు ముఖ్య ం కాదని మెరుగైన విద్యను అభ్యసించడమే ప్రధానమన్నారు. ఆంగ్ల భాషతోపాటు తమకు ఇష్టమైన సబ్జక్ట్‌ను అభ్యసించి పట్టు సాధించాలన్నారు. అనంతరం దాతలను, కళాశాల సిబ్బంది ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు సాదం శ్రీనివాసరావు, సాదం ఉష, విజయకుమారి, శైలజ, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, కోదాడ ఇంఛార్జ్ ప్రిన్సిపల్ లక్ష్మయ్య, కళాశాల సిబ ్బంది మద్దిమడుగు సైదులు, ప్రణతి, కెఎల్.నరసింహ, కర్నాటి శ్రీనివాస్, వనపర్తి శ్రీనివాస్, జానకిరామ్‌రెడ్డి, హోంగార్డ్ నటరాజ్, నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, సైదిరెడ్డి తదితరులు

## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 20 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నరసింహ పద్మ దంపతులు, శ్రీకాంతాచార్యులు దంపతులు, మనోహర్, శ్రీధర్, బ్రహ్మాంలకు ఆలయ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## శ్రీస్వయంభు సన్నిధిన 22వ తేదీన కొబ్బరికాయలు, ప్రసాదములు విక్రయ హక్కు పొందే వేలం పాట

మేళ్లచెరువు ఆగష్టు 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం జరిగిన ధర్మకర్తల సమావేశంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార ్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ఒక సంవత్సరం పాటు కొబ్బరికాయలు, ప్రసాదములు అమ్ముకునేందుకు హక్కు పొందే వేలం పాట కార్యక్రమాన్ని ఈనెల 22వ తేది గురువారం ఉదయం 10గం.లకు ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఆగష్టు 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, పలు రకాల పుష్పమా లలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సే వలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణ ప్రసాద్, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 20 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ల మానవహారం

ప్రభాతవార్త,సూర్యాపేట:

కలకత్తాలో జరిగిన జూనియర్ మహిళా డాక్టర్ అభయ దారుణ హత్య, అత్యాచారంపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని పదిమంది వైద్య నిపుణులతో కమిటీ వేయడం హర్షణీయమని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. కలకత్తాలోని ఆర్జికల్ ఆసుపత్రిలో దారుణంగా అత్యాచారానికి గురై హత్య చేయబడిన జూనియర్ డాక్టర్ అబయకు నివాళులు అర్పిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద జూనియర్ డాక్టర్‌లు మానవహారం ఏర్పాటు చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సేవ్ డాక్టర్స్ అంటూ నేలమీద చిత్రాలు గీశారు. అంతకుముందు మెడికల్ కాలేజ్ నుండి రైతుబజార్ అంబేద్కర్ వనఇరగహం వదరకు జూనియర్ డాక్టర్‌లు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. డాక్టర్‌లకు రక్షణ కల్పించాలని, భద్రత లేకుండా విధులు నిర్వహించలేమని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రదీప్, అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పృధ్వీ కళ్యాణ్, జనరల్ సెక్రెటరీ అజయ్ కుమార్, షాబాద్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్, జూనియర్ ప్రెసిడెంట్ డాక్టర్స్, మెడికోలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త):
ప్రభుత్వం డాక్టర్లను వెంటనే రక్షణ కల్పించాలని డాక్టర్లపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, డాక్టర్ అత్యాచార హత్య సంఘటనపై నిరసిస్తూ ఎన్ఎస్ఆర్సీ ఆధ్వర్యంలో మంగళవారం కొండమల్లేపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఆర్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించాలని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించడం జరిగిందని న్యాయస్థానాలపై ప్రజలందరికి విశ్వాసం ఉందని తెలిపారు. మహిళలకు రక్షణ కరువైందని పగలే మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్‌ను కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన నిందితులను ఉపేక్షించకుండా వెంటనే



శిక్షించాలన్నారు. రోజులు గడుస్తున్న కొద్ది సాక్ష్యాలు తారుమారు అవుతున్నాయని రాజకీయ ప్రలోభాలకు గురవుతూ నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాస్, బండి నరేష్, పెద్దిశెట్టి సత్యనారాయణ, అల్తాఫ్, ఎండీ అరిఫ్, ఎండీ ఖాజా మోహినోద్దీన్, ఏసీ మల్లేష్, గంజి యాదమ్మ, రాజేష్, బొజ్జ నాయక్, యాదగిరి, తుకారం, ముబాసిర్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సాంప్రదాయ వేడుక తీజ్

## ఉట్కూరి వేమన్ రెడ్డి

కొండమల్లేపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త):
కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్యతండాలో మంగళవారం రోజున సాయంత్రం గిరిజనులు ఘనంగా తీజ్ పండుగ నిర్వహించుకున్నారు. ఈ పండుగలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పండుగలో గిరిజన యువతులు సేవాలాల్ మహారాజ్ కి మేరు మా యాడికి గోధుమలు నానబోసి తరువాత బుట్టలో పోసి తొమ్మిది రోజులు పెళ్లిగాని ఆడపిల్లలు పూజలు చేసి 9వ రోజు గిరిజన మహిళలు, యువతులు, గ్రామస్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. అలాంటి పండుగ వాతావరణంలో



గిరిజనులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమావత్ తరాణి రాజునాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమావత్ రమేషబాబు, రమేష్ నాయక్, నాగేందర్, కార్తీక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

తిరుమలగిరి (ప్రభాతవార్త):
రాజీవ్ స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడేందుకు పురంకితమవుదాం, రాజీవ్ వల్లే దేశంలో సాంకేతిక విప్లవం ఆయన కృషితోనే ఐటీ, టెలికాం రంగాల అభివృద్ధి దేశ యువతకు రాజీవ్ ఒక స్ఫూర్తి, దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో రాజీవ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ హాఫీజ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమీలాలన,



మున్సిపల్ కౌన్సిలర్ మొగుల్లా జితేందర్, ఎస్టీ సెల్ చైర్మన్ ప్రేమ్ ప్రసాద్, ఎస్సీ సెల్ చైర్మన్ బందెల్లి రవి, ఐఎన్‌టియుసి చైర్మన్ పానుగంటి గణేష్, మండల కాంగ్రెస్ నాయకులు దుపాటి మల్లయ్య, దాచేపల్లి వెంకన్న ధరావత్ రామోజీ, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

# ధరఖాస్తుల స్వీకరణకు అధికారుల నియామకం

మోత్కూర్ (ప్రభాతవార్త):
రైతుల నుండి పంట రుణమాఫీ కానీ రైతుల దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం కొరకు ప్రతి మండలంలో నోడల్ అధికారి, జిల్లాలో జిల్లా నోడల్ అధికారులను నియమించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమకి రుణమాఫీ కానట్లయితే వారి యొక్క బ్యాంక్ లోన్ ఎకౌంటు పట్టదార్ పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలను అప్లికేషన్‌తో జత చేసి సంబంధిత మండల వ్యవసాయ అధికారి, నోడల్ అధికారికి ఇవ్వవలసిందిగా కోరారు.

# వయ్యారిభామ సమస్యాత్మకమైన కలుపు

రాజాపేట (ప్రభాతవార్త):
వయ్యారి భామ సమస్యాత్మకమైన కలుపు మొక్క అని వాటిని నివారించకపోతే ప్రజలు, రైతులు అనారోగ్య బారిన పడతారని జాతీయ పరిశోధన సంస్థ హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ బి.శ్రీదేవి అన్నారు. మంగళవారం రాజాపేట క్లస్టర్ రైతు వేదిక వద్ద సమీప ప్రాంతాలలో వయ్యారి భామను నివారించే పద్ధతిని వ్యవసాయ శాఖ అధికారులు ఎం.అపర్ణ, అంజయ్య, ప్రీతి, వినీతల సహకారంతో రైతులకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కురారం, బొందుగుల, పారుపల్లి, జాల, పాముకుంట, రాజాపేట స్థానిక రైతులు, ఆర్థిక శాస్త్రవేత్త పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసన్న, రైతులు పాల్గొన్నారు.



# రాజాపేటలో రాజీవ్ గాంధీ జయంతి

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్ర పార్టీ ఆఫీసులో మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ కార్యక్రమం చేపట్టారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నమిల కేదార్ గౌడ్, మెడిశెట్టి సురేష్, రామ్ గళ్ళ శ్రీనివాస్, ఎస్ఎస్ఎల్ జిల్లా నాయకులు పెద్బోళ్ల ప్రభాకర్, పుల్లంగారి పోచయ్య, అంకతి రమేష్, పాండవుల బసవరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

## -మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, ఆగస్టు 20, (ప్రభాతవార్త)
భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార అసమాన సమాజంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహోన్నతమైన వ్యక్తి రాజీవ్‌గా ఒదిగి, భారత దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పరకాల మాజీ ఎమ్మెల్యే మొ లుగూరి బిక్షపతి అన్నారు. 80వ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా బిక్షపతి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.




# ఆంగోతు శ్రీనుకు అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పదోన్నతి

నాగారం 20 (ప్రభాతవార్త)



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంగోతు శ్రీను అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ మహేంద్రకుమార్, సిబ్బంది ఆయనను అభినందించారు.

# సీనియర్ అసిస్టెంట్ సస్పెండ్

నాగారం 20 (ప్రభాతవార్త)
నాగారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షఫీని మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ అసిస్టెంట్‌పై ఉద్యోగులు పలు ఆరోపణలు చేయడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ ఆరోపణలు రుజువు కావడంతో అతనిపై చర్యలు తీసుకున్నారు.

# మండల వ్యవసాయ అధికారిగా కృష్ణకాంత్

నాగారం 20 (ప్రభాతవార్త)



నాగారం మండల వ్యవసాయ అధికారిగా కృష్ణకాంత్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ వ్యవసాయ అధికారిగా పనిచేసిన పెందోట గణేష్ అర్వపల్లి మండల వ్యవసాయ ధికారిగా బదిలీపై వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని అన్నారు.

# ఉద్యమకారుడి మరణం బాధాకరం

నాగార్జునసాగర్ 20 (ప్రభాతవార్త)
నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ 7వ వార్డు పైలాన్ నందు తెలంగాణ ఉద్యమ నాయకుడు, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా మంగళవారం తెల్లవారుజామున ఆకాల మరణం చెందారు. వారి నివాసంలో వారి పార్థీవదేహాన్ని నల్గొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎం.సి.కోటిరెడ్డి సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు చాంద్ పాషా మృతి బాధాకరం అని వారి లేని లోటు పార్టీకి తీరని లోటని వారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రమౌళి నాయక్, జిల్లా మైనార్టీ నాయకులు హబ్బుల్ హలీం, లక్ష్మణ్ నాయక్, కొండలు, మసీద్ రాము, చిన్ని, జిలానీ, అర్జున్, దుబ్బ ముత్తయ్య, మత్రునాయక్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## చేనేత - టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో ప్రవేశానికి ఆహ్వానం

*జనగామ టౌన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త) :*



చేనేత, టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో మూడుసంవత్సరాల కోర్సుకు ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంజూరైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) హైదరాబాద్ లో మొదటి సంవత్సరం (2024-25)కు గాను 60సీట్లకు చేనేత-టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమో కోర్సులో మూడుసంవత్సరాల కోర్సుకు ప్రవేశంకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండవలెనని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ తేదిని ఈనెల 31వరకు పూర్తి చేసి దరఖాస్తులను కమిషనర్ (చేనేత:జౌళి) శాఖ కార్యాలయం, చేనేత భవనం, 3వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్-500001. లేదా సహాయ సంచాలకులు (చేనేత: జౌళి) శాఖ కార్యాలయం, జనగామ-506167 వారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు దరఖాస్తు పొందుటకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, మరిన్ని వివరాలకు ఓఎస్‌డీ హిమజాకుమార్ సెల్: 9030079242 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*జనగామ టౌన్, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*

జిల్లాకేంద్రంలోని అత్రి మహర్షి గురుకుల పాఠశాల 1999-2000 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను శ్రీఫంక్షన్‌హాల్‌లో ఎంతో అపూర్వంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.నర్సి రెడ్డి, ఉపాధ్యాయులు రవికాంత్, శ్రీరామ్, గోర్‌సింగ్, వాణి, కళావతిలను శాలువాలతో సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఇరవైనాలుగు సంవత్సరాల అనంతరం కలుసుకోవడంతో ఒకరినొకరు వారి గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీపై బీఆర్ఎస్ కన్నెర్ర

*పాలకుర్తి, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*

పాలకుర్తి మండలకేంద్రంలో మాజీ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా చౌరస్తాలో నిరసన తెలిపి రైతు వేదిక క్లస్టర్‌లో అధికారులకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి రైతులను నట్టేటా ముంచిందని, అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ తక్షణమే చేయాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పున్నూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ నల్ల నాగిరెడినడ, మాజీ ఎంపీపీ బొబ్బల అశోక్‌రెడ్డి, పాము శ్రీనివాస్, ధరావత్ యాకూబ్, కదుడల కరుణాకర్‌రెడ్డి, గుగ్గిళ్ల యాకయ్య, లావుడ్య దేవానాయక్, తిమ్మారావు, కళింగరావు, యాకయ్య, దేవేందర్, మహేందర్, ఉపేందర్, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నరసింహ పద్మ దంపతులు, శ్రీకాంతాచార్యులు దంపతులు, మనోహర్, శ్రీధర్, బ్రహ్మంలకు ఆలయ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

*నేరేడుచర్ల ఆగష్టు 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామంలో జరిగిన ఘర్షణలో మహమ్మద్ షేక్ జానీ (47) చికిత్స పొందుతూ మృతి చెందగా నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ షేక్ మీరా,మహ్మద్ షేక్‌జాన్, మహమ్మద్ షేక్ ఆశాబి ముగ్గురు కలిసి పాత కక్షలు, కుటుంబ తగాదాలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 15వ తేది సాయంత్రం కర్రలు, ఇనుపరాడ్‌తో మహమ్మద్ షేక్ జానీపై దాడి చేశారు. అనంతరం జానీ భార్య సన్నీబి గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించింది. రాత్రి ఇంటి వద్దనే ఉన్న జాని ఈనెల 16వ తేదిన సూర్యాపేటలోని శ్రీరామ్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయించింది. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో ఈనెల 17న హైదరాబాద్ బీఎన్.రెడ్డి నగర్‌లోని వెల్‌నెస్ ఆస్పత్రికి మెరుగైన చికిత్సకోసం తీసుకు వెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడి ఆస్పత్రి వైద్యులు సమాచారం ఇవ్వడంతో భార్య ఆశాబి ఈనెల 18న ఉదయం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. 18న సాయంత్రం జానీమృతి చెందాడు. భార్య ఆశాబి ఫిర్యాదు మేరకు హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం అనంతరం కేసు నమోదు చేసుకొని హుజూర్‌నగర్ సిఐ ఆధ్వర్యంలో విచారణ జరిపినట్లు తెలిపారు.నిందితులను మంగళవారం పట్టుకొని సాయంత్రం కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి

*బచ్చన్నపేట, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు, నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, మండల సీనియర్‌నాయకులు ఎండి.మసూద్, అల్వాల రాధా ఎల్లయ్య, మండల యువ నాయకుడు జిల్లా సందీప్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, నర్సింగరావు, వేములవెంకట్, ఆగయ్య, బాలరాజు, సందెల రాము, హరికృష్ణ, భద్రయ్య,స్వామి,మహిపాల్‌రెడ్డి, భాస్కర్, కొండబాబు, వెంకటేష్, భాస్కర్, కనకరాజు, కరుణాకర్,వేణు,వందన,బాలమణి, నీల కృష్ణవేణి పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**ప్రభాతవార్త,సూర్యాపేట:** డ్రగ్స్ నిర్మూలన కోసం అన్ని శాఖలు ఒకటిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో నషాముక్త్ భారత్ అభియాన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు. యువతకు, పెద్దలకు అవగాహన కలిగేలా కార్యక్రమాల నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రవి, ఆర్డీవోలు కోదాడ సత్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, డిడబ్ల్యూఓ కే.నరసింహారావు, డైమండ్వెల్ఫేర్ డిఈఈఓ అశోక్, డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్, డిఎఈఓ బాలు నాయక్, సీ సెక్షన్ సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరాజు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి శీలం మల్లయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి రాజీవ్ చేసిన సేవలు గొప్పవి

- ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 20 ప్రభాతవార్త** భారత దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు గొప్పవని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌లు అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ ప్రధానిగా, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఐటి కమ్యూనికేషన్, టెలికాం రంగాలను ఎంతగానో అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ గొప్పతనాన్ని చాటారని అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతికపరంగా తీసుకు వచ్చిన విప్లవాత్మక మార్పుల వలన నేడు దేశం అనేక రంగాలలో అభివృద్ధిపథంలో ముందుంచిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మన్సూర్ అలీ, వల్లపుదాసు కృష్ణ, ముశం సత్యనారాయణ, కుక్కడపు మహేష్, ఎడ్ల విజయ్, యోహాన్, ముక్కంటి, చింతకాయల రాము, లచ్చిమళ్ల నర్సింహారావు, ఎడవెల్లి వీరబాబు, బొద్దు గోవిందరావు, రామ్మూర్తి, రజాక్ బాబా, హనీఫ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## రెన్యువల్‌కోసం సదరంక్యాంపులో స్లాట్‌బుకింగ్ చేసుకోవాలి

*జనగామ టౌన్, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*

దివ్యాంగులు రెన్యువల్ కొరకు సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్.వసంత తెలిపారు. రెన్యువల్ ఆర్థోపెడిక్ 10, మానసిక వికలాంగుల రెన్యువల్ (ఎంఐ)3, (ఎంఆర్)రెన్యువల్ 4, కొత్తవారు 8ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వికలాంగులు కొత్తవారికి మీ-సేవాలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియఅని, అందుబాటులో ఉన్న మీ-సేవా కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతీరోజు ఉంటుందన్నారు. అర్హులైన వికలాంగులు సమీపంలోని మీ-సేవా కేంద్రాలలో స్లాట్ బుక్‌చేసుకోవాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, అగస్టు 20 ప్రభాతవార్త*

పరిసరాల పరిశుభ్రతతో పాటు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నేను-నా మిర్యాలగూడ అనే వినూత్నకార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమంలో లక్ష మొక్కలు నాటేందుకు రూపొందించిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 20వేల మొక్కలను నాటేందుకు కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా ప్రతి రైస్ మిల్లు 250 మొక్కలు నాటే కార్యక్రమంలో కీర్తిరైస్ మిల్లులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమంలో స్వచ్ఛ ఒదంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరు నగరు భార్గవ్,మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి



వెంకటరమణచౌదరి, రాష్ట్ర మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, డాక్టర్ బండారు కుశలయ్య,రేపాల మధు, రేపాల అంతయ్య, గుడిపాటి నవీన్, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన రామలింగయ్య యాదవ్, నూకపంగ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి పాక రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ చదువులు సాగేదెలా...?

మొదటి పేజి తరువాయి

*చింతపల్లి,20ఆగష్టు,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం చెప్పే మాటలు నీటి మూటలుగానే మిగిలి పోతు న్నాయి.మా పిల్లలకు న్యాయం జరగాలని గ్రామస్తులు పాఠశాల ముందర ధర్నా నిర్వహించేంత పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వ విద్యావ్యవస్థ ఎంత దిగసారిందో అర్థం చేసుకోవచ్చు.చింతపల్లి మండలం తక్కెళ్లపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతినుండి 7వ తరగతివరకు 31 మంది విద్యార్థులకు ప్రభుత్వం నలుగురు ఉపాధ్యాయులను కేటాయించగా, ఒకరు ఈ నెల 30న రిటైర్‌మెంట్ అవుతున్నారని లాంగ్ లీవ్‌లో ఉండగా,మరొక ఎస్జీటి టీచర్‌ను కేవలం ఉపాధ్యాయుల జీతాలు చేయడం కోసం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలకు పంపడంతో పిల్లలకు బోధనలలో తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు,పిల్లల తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఇదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మరో ఎస్జీటి ఉపాధ్యాయుడు వీటి నగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆదేశానుసారం అనధికారికంగా కేవలం ఉపాధ్యాయుల జీతాలు చేయడం కోసం విటినగర్ జిల్లా పరిషత్ పాఠశాలకు వెళుతూ అక్కడే కాలక్షేప చేస్తున్నాడని గ్రామస్తులు బాహాటంగానే ఆరోపణలు చేస్తున్నారు.మిగిలిన ఇద్దరు ఉపాధ్యాయులు 1నుడి 7వ తరగతి వరకు పాఠాలు బోధించలేక తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. పాఠశాల విద్యార్థులు పాఠాలు బోధించేవారు లేక అరకొర చదు వులతో కాలం నెట్టుకొస్తున్నారు.ఇట్టి విషయంపై పలు ఫిర్యా దుల విద్యాశాఖ అధికారులకు అందినప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఏమీ చేయలేని దుస్థితి ఏర్పడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.విటినగర్ జిల్లా పరిషత్ పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అనధికారికంగా ఓ ఉపాధ్యాయుడిని నెలలో 2 రోజులు చేసే జీతాలకు నెలంతా ఒక ఎస్జీటి ఉపాధ్యాయునికి పాఠశాలలో కాలక్షేపం




చేయిస్తూ లక్షల జీతాలు ఇస్తున్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కోరిక మేరకు ఆ పాఠశాలకు పంపి మరో ఉపాధ్యా యురాలు పదవి విరమణ సమీపిస్తుండ టంతో ఉన్న ఇద్దరు ఉపాధ్యా యులతో ఎలా విద్యార్థులకు బోధిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, విద్యా ధికారులు స్పందించి విద్యార్థుల జీవితాలతో ఆటలాడకుండా వారికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మా పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన ఉపాధ్యా యులను మా పాఠశాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు. లేని ఎడల బాలల హక్కుల రక్షణ చట్టం ,మానవ హక్కుల చట్టంలో సంబందిత అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్,ఎంఈవో, డిఈవోలపై ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు,పిల్లల తల్లిదండ్రులు హెచ్చరించారు.

# రుద్రవెల్లి వద్ద.. పరవళ్లు తొక్కుతున్న మూసీ

మొదటి పేజి తరువాయి



హైద్రాబాద్ జంట నగరాలతో పాటు చుట్టు పక్కల కురిసిన వర్షాలతో మంగళవారం ఉదయం నుంచి మూఈస పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తుంది. మండలంలోని బీబీనగర్-భూదాన్‌పోచంపల్లి మండ లాలను కలిపే రుద్రవెల్లి గ్రామ సమీపంలో గల కత్వ పై నుంచి మూసీ పరవళ్లు తొక్కుతూ ఉదృతంగా ప్రవహిస్నుది. దీంతో రెండు మండ లాలకు వెళ్లే మార్గం గుండా రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. సంఘటన స్థలానికి రెవిన్యూ, పోలీసు సిబ్బంది చేరుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ మార్గం ఉండి ప్రయాణించే ప్రయాణికులను పెద్ద రావులపల్లి, మక్త అనంతారం గ్రామాల మీదుగా పంపించారు. హైద్రాబాద్ జంట నగరాల్లో వర్షం పడిన రపతి సారి ఇలాంటి సంఘటనలు జరగడం పరిపాటిగా మారింది. గతంలో మక్త అనంతారం పెద్దరావులపల్లి కత్వపై నుంచి కూడా మూసీ ప్రవహించేది. ఈ మార్గాల మధ్య కూడా రాకపోకలు స్తంభించేవి కాగా మక్త అనంతారం పెద్ద రావులపల్లి గ్రామాల వద్ద గల కత్వల స్థానంలో



బ్రిడ్జీల నిర్మాణం చేయడంతో ఆ సమస్య తగ్గిపోయింది. రుద్రవెల్లి కత్వపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. రుద్రవెల్లి వద్ద గత ప్రభుత్వం హాయాంలోనే వంతెన నిర్మాణం జరగవలసి ఉండగా నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడి ఆలస్యంగా ఈ మధ్య కాలంలోనే తిరిగి నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మాణాలు పూర్తయితే రాకపోకలకు అంతరాయం కలిగే సమస్యకు తెరపడనున్నది. ఏది ఏమైనా బ్రిడ్జీ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలి

*పెద్దవూర, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

కార్యదర్శులు అందుబాటులో ఉండి మండలంలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వచ్ఛ దనం పచ్చదనంపై పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వచ్ఛదనం పచ్చదనం కింద గ్రామాలల్లో పారిశుధ్య, తాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలని అన్నారు. గ్రామాలకు, పట్టణాలకు వచ్చే దారుల వెంబడి ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దన్నారు. గ్రామాలల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లను వినియోగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల న్నారు. గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డులను వినియోగం లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గుంతల రోడ్లను పూడ్చి వేయాలని, అవసరమైన రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి రాజీవ్ చేసిన సేవలు గొప్పవి

**- ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**


*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 20 ప్రభాతవార్త*



భారత దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు గొప్పవని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌లు అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ ప్రధానిగా, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఐటి కమ్యూనికేషన్, టెలికాం రంగాలను ఎంతగానో అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ గొప్పతనాన్ని చాటారని అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతికపరంగా తీసుకు వచ్చిన విప్లవాత్మక మార్పుల వలన నేడు దేశం అనేక రంగాలలో అభివృద్ధిపథంలో ముందుంచిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మన్సూర్ అలీ, వల్లపుదాసు కృష్ణ, ముశం సత్యనారాయణ, కుక్కడపు మహేష్, ఎడ్ల విజయ్, యోహాన్, ముక్కంటి, చింతకాయల రాము, లచ్చిమల్ల నర్సింహారావు, ఎడవెల్లి వీరబాబు, బొడ్డు గోవిందరావు, రామ్మూర్తి, రజాక్ బాబా, హనీఫ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి

*ఆలేరు ప్రభాతవార్త:*



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మున్సిపల్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరితో ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు 7వ వార్డు, 12వ వార్డు, కుమ్మరి వాడ బొడ్రాయి, ప్రగతి విద్యాలయం, బ్రహ్మంగారి గుడి రోడ్డు, పలు వార్డులలో లోతట్టు ప్రాంతాలు అధికారులు చొరవ తీసుకుని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆలేరు మున్సిపల్ ప్రజలకు వర్షాలతో సీజనల్ వ్యాధుల ప్రబలించే ప్రమాదం ఏర్పడక ముందే, పలు వార్డులలో దోమల మందు, బ్లీచింగ్, పిచ్చి గడ్డిని తొలగించి, ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.